నివాస్ న్యూస్

తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 442 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్,మంగళవారం.19.08.2025 పేజీలు :6 వెల : రూ.4

రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి

బీసీ సెల్ అధ్యక్షుడు వంగ రవి యాదవ్ ని పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క

ములుగు నివాస్ న్యూస్ ఆగస్టు 18

నాడు ములుగు పట్టణ కేంద్రానికి చెందిన జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు వంగ రవి యాదవ్ కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఉండగా ఈ రోజు వారి నివాసంలో రాష్ట్ర మంత్రి. సీతక్క పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకుని తొందరగా కోలుకోనీ ప్రజలకు అందుబాటులో ఉండాలని ధైర్యం చెప్పారు మంత్రితో పాటు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ రాష్ట్ర,జిల్లా నాయకులు,బ్లాక్ కాంగ్రెస్ నాయకులు,యూత్ నాయకులు,మహిళ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

ఆంధ్రప్రదేశ్ కి యూరియా కొరత అవసరం ఉందని నారా లోకేష్ బిజెపి జాతీయ అధ్యక్షులు కోరారు

ఢిల్లీ/ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 18

ఢిల్లీలో బీజేపీ జాతీయ అధ్యక్షులు, కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమం, ఎరువులు, రసాయనాల శాఖల మంత్రి . జె పి నడ్డా గతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యాను. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ లో ముమ్మరంగా వ్యవసాయ పనులు కొనసాగుతున్న నేపథ్యంలో యూరియా కొరత ఉందని, వెంటనే రాష్ట్రానికి అవసరమైన యూరియా కేటాయించాలని కోరాను. ఈనెల 21నాటికి ఆంధ్రప్రదేశ్ కు 29వేల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయిస్తామని, రాష్ట్రంలో యూరియా సమస్యను పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఏపీలో ప్లాస్టిక్ పార్క్ ఏర్పాటుకు సహకారం అందించాలని కోరగా.. నడ్డా ఆమోదం తెలిపారు.

ప్రధాని మోదీని కలిసిన ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థి

డిల్లీ/హైదర్ బాద్ నివాస్ న్యూస్ ఆగస్ట్ 18

ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపికైన సీపీ రాధాకృష్ణన్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలిశారు. తనను ఈ పదవికి ఎంపిక చేసినందుకు మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ భేటీలో దేశ భవిష్యత్తు, అభివృద్ధిపై ఇద్దరూ చర్చించినట్లు సమాచారం. సీపీ రాధాకృష్ణన్ గతంలో రెండు సార్లు కోయంబత్తూరు నుంచి లోక్ సభకు ఎన్నికయ్యారు.

రేవంత్ రెడ్డికి, ఉత్తంకుమార్ రెడ్డికి నీళ్ల విలువ తెలియదు.

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 18

కాంగ్రెస్ ప్రభుత్వ నేరపూరిత నిర్లక్ష్యం వల్ల రాష్ట్ర రైతాంగానికి తీవ్రమైన నష్టం జరుగుతున్నది.కట్టినఇల్లు పెట్టిన పొయ్యిలాగా కాళేశ్వరం ప్రాజెక్టు ఉంటే, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం నీళ్లను సముద్రంలోకి వదులుతూ ప్రాజెక్టును పడావు పెట్టింది. ఇప్పటికైనా బురద రాజకీయాలుమాని వరద నీటిని ఒడిసి పట్టండి. మాజీ మంత్రి హరీశ్ రావు

"అడుక్కోవడం కాదు - పాలన మనదే కావాలి"

బహుజనుల రాజ్యాధికారమే అంబేద్కర్ కు నిజమైన నివాళి
చుంచు కుమార్ ప్రజాధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు

హైదరాబాద్, నివాస్ న్యూస్ ఆగస్టు18

"తెలంగాణలో 50 లక్షల మాదిగలు ఉన్నా, ఒక్క ముఖ్యమంత్రి సింహాసనం అందుకోలేకపోతున్నారు. కానీ పది వేల మందికీ లేని వర్గాలు మాత్రం అధికారం సొంతం చేసుకుంటున్నాయి. ఇది కేవలం సంఖ్యల అన్యాయం కాదు %-% ఇది బహుజనులపై జరుగుతున్న రాజకీయ దోపిడీ" అని ప్రజాధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు చుంచు కుమార్ ఘాటుగా ప్రశ్నించారు.

"అడుక్కోవడం కాదు – రాజ్యాధికారం నేర్చుకోవాలి"

" తెలంగాణ ఉద్యమం కోసం యువతులు, మేధావులు పోరాడారు. కానీ ఈరోజు వాళ్లంతా చేయి చాచి పథకాలు అడుగుతున్నారు. ఉద్యోగాలు కావాలి, పథకాలు కావాలి అని అడగడం తప్ప – రాజ్యాధికారాన్ని సాధించాలనే ధైర్యం ఎందుకు చూపడం లేదు?" అని ఆయన ప్రశ్నించారు.

అయన స్పష్టం చేశారు:

"అడుక్కోవడం వల్ల మనం పథకాలను పొందవచ్చు, కానీ పాలించే స్థాయికి ఎదగలేం. మనమే ముఖ్యమంత్రి అవ్వాలి, మనమే రాజ్యాన్ని నడపాలి అని ఆలోచించకపోతే – బహుజనుల శక్తి ఎప్పటికీ వృథా అవుతుంది."

ఐక్యతే మార్గం

"ఇక మోసపోకండి. రెడ్డి – రావుల రాజ్యం భూస్థాపితం కావాలంటే, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు ఏకమవ్వాలి. పథకాల కోసం అడుగుతూ ఉండటం మానేసి – రాజ్యాన్ని మనమే ఇచ్చే స్థాయికి చేరుకోవాలి. ఐక్యతే మన బలం, ఐక్యతే మన ఆయుధం" అని ఆయన స్పష్టం చేశారు.

అంబేద్కర్ కలల నిజమైన నివాళి

"అంబేద్కర్‌ను జయంతులు, వర్ధంతులు జరుపుకోవడమే గౌరవం కాదు. బీసీ–ఎస్సీ–ఎస్టీ–మైనారిటీలు కలసి రాజ్యాన్ని సొంతం చేసుకోవడమే ఆయనకు నిజమైన నివాళి. ఇక అడుక్కోవడం కాదు – పాలించడం నేర్చుకోవాలి" అని చుంచు కుమార్ గట్టిగా అన్నారు.

నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజలకు పిలుపు

"తెలంగాణలో నాలుగున్నర కోట్ల ప్రజలు ఉన్నారు. ఈ ప్రజలు ఒకే వేదికపై ఏకమైతే – బహుజన రాజ్యం తప్పక వస్తుంది. ఇకనైనా అందరూ ఆలోచించాలి. ఇలాంటివి ఇక కొనసాగకూడదు. తెలంగాణలో నిజమైన ప్రజా రాజ్యం రావాలంటే – ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు కలిసి బహుజన పాలన స్థాపించాలి" అని ఆయన పిలుపునిచ్చారు.

హైదరాబాద్ నగరం నడిబొడ్డున సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి శంకుస్థాపన

హైదరాబాద్ నివాస్ న్యూస్ఆగస్టు 18

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్, 375 వ జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేసింది, ట్యాంక్ బండ్ వద్ద బుద్ధ పూర్ణిమ ప్రాజెక్టు ఆఫీస్ ఎదురుగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్, విగ్రహానికి సోమవారం ఉదయం 10:30 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులు విగ్రహానికి శంకుస్థాపన చేయనున్నారు. బీసీ నాయకుడిగా పేరున్న సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం ఏర్పాటు చేయడంపై పలు వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. బీసీల సానుభూతి, అండదండలు పొందడానికే రేవంత్ సర్కార్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి, బీసీల పూర్తి మద్దతు పొందడానికే కాంగ్రెస్ సర్కార్ ఈ వ్యూహం రచించిందని ప్రతిపక్ష నాయకులు ఆరోపిస్తున్నారు. అయితే బీసీలను సంఘటితం చేసేందుకే విగ్రహ ఏర్పాట్లు చేస్తుందని కాంగ్రెస్ నాయకుడు చెప్తున్నారు. అనంతరం 11 గంటలకు రవీంద్ర భారతిలో పాపన్న గౌడ్ జయంతి వేడుకలకు ఆయన హాజరవుతారు. సర్వాయి పాపన్న గౌడ్ ?జయంతి వేడుకల

ముగించుకుని సాయంత్రం 4 గంటల నుంచి 7 గంటల వరకు సీఎం రేవంత్ రెడ్డి నివాసంలో గ్రూప్ ఇన్సూరెన్స్ పాలసీలు, టి –ఫైబర్‌పై అధికారులతో సమీక్ష నిర్వహిస్తారు.

కేసీఆర్ ఇచ్చిన జీవోనే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు అడ్డంకి!

హైదర్ బాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 18

తెలంగాణ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వలేకపోతున్నామని రేవంత్ రెడ్డి అంటున్నారు. కేసీఆర్ చేసిన పంచాయితీ రాజ్ చట్టంలో రిజర్వేషన్లు అన్నీ 50శాతం లోపే ఉండాలని ఉందన్నారు. ఆ చట్టమే ఇప్పుడు బీసీలకు 42% రిజర్వేషన్లు అందకుండా అడ్డంకిగా మారిందని సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ శంకుస్థాపన సభలో ఆయన మాట్లాడారు. బీసీలకు రిజర్వేషన్ల అంశంలో కేసీఆర్ చేసిన తప్పిదం వల్లే సమస్యలు వచ్చాయని తేల్చారు. రేవంత్ రెడ్డి ఈ మాట చెప్పడం ఇదే మొదటి సారి కాదు. అసెంబ్లీలోనూ చెప్పారు. ఢిల్లీ ధర్నాలోనూ చెప్పారు. గతంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించినప్పుడు కోర్టు ఆదేశాల ప్రకారం రిజర్వేషన్లను సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం 50 శాతానికి పరిమితం చేస్తూ ఉత్తర్వులు జారీ చేసి ఎన్నికలు నిర్వహించాల్సి వచ్చింది. అంతకు ముందే ఉమ్మడి రాష్ట్రంలో సుప్రీంకోర్టు ప్రత్యేక అనుమతితో బీసీలకు ఎక్కువ రిజర్వేషన్లు ఇచ్చి స్థానిక ఎన్నికలు నిర్వహించారు. ఆ తర్వాత సుప్రీంకోర్టు.యాభై శాతం లోపే రిజర్వేషన్లను ఖరారు చేయాలని

ఆదేశించింది. దాంతో కేసీఆర్‌కూ తప్పలేదు. అయినా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. పార్టీ తరపున కామారెడ్డి డిక్లరేషన్ రిలీజ్ చేశారు. ఇప్పుడు కేంద్రం అంగీకరించకపోవడంతో అమలు చేయలేకపోతున్నారు. సెప్టెంబర్ నెలాఖరుకు.. స్థానిక ఎన్నికలు పూర్తి చేయాల్సి ఉంది. ఇప్పటి వరకూ రిజర్వేషన్ల అంశంపై ఏం చేద్దామన్నదానిపై రేవంత్ సర్కార్ నిర్ణయం తీసుకోలేకపోయింది.

విపక్షాల ఉప రాష్ట్రపతి అభ్యర్థి ఈయనేనా?



డిల్లీ/హైదర్ బాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 18

ఎన్ డి ఏ ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా సి పి.రాధాకృష్ణన్ ఎంపికవ్వగా విపక్ష ఐ ఎన్ డి ఏ కూటమి అభ్యర్థి ఎవరన్న దానిపై ఉత్కంఠ నెలకొంది. అయితే తమిళనాడుకే చెందిన డి ఎం కె, ఎంపీ. తిరుచ్చి శివను ప్రకటించే అవకాశముందని జాతీయ మీడియాలో వార్తలొస్తున్నాయి. 2026 టి ఎన్.అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో 2 కూటములు వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది. ఇవాళ సాయంత్రం కాంగ్రెస్ చీఫ్ ఖర్గే నివాసంలో జరిగే ప్రతిపక్షాల భేటీలో అభ్యర్థి ఎవరో తేలనుంది.

గణేషుని పూజిస్తే సర్వ విఘ్నాలు తొలుగుతాయి

నివాస్ న్యూస్ ప్రతినిధి పాల్వంచ:

ఆది దేవుడు గణేషుని పూజిస్తే సర్వ విఘ్నాలు తొలుగుతాయని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి.సి. ఎం.ఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని 5 వార్డు గాంధీనగర్ లో ఓం గణేష్ మహారాజ్ యూత్ ఆధ్వర్యంలో జరగనున్న గణపతి నవరాత్రి ఉత్సవాల మండప నిర్మాణాల పనులు సోమవారం కొత్వాల కర్ర పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేషుని పూజతో అంతా శుభం జరుగుతుందని అన్నారు. నిర్వాహకులు నియమనిష్టలతో నవరాత్రి పూజలు నిర్వహించాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమాల్లో కమిటీ సభ్యులు ముగిది శంకర్,పెద్దిని నవీన్, ధసలపురి ప్రశాంత్, ధసలపురి దుర్గా ప్రసాద్, శివ, శశి, ధీరజ్, బి. ఎల్. నవీన్, ఖలీల్, రమేష్, మహేష్, ప్రాంత పెద్దలు కొత్తపల్లి సోమయ్య, నందిగామ జయరాజు,వెంకన్న, పెయింట్ వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ నాయకులు అలెక్స్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా జరిగిన భూమి పూజ

నివాస్ న్యూస్ ప్రతినిధి పాల్వంచ:

ఈనెల 27 నుంచి జరిగే వినాయక నవరాత్రి మహోత్సవములకు పాల్వంచ వర్తక సంఘం ఆధ్వర్యంలో వేద పండితులు నాని శర్మ చే భూమి పూజ చేయడం జరిగింది. ఈ గణపతి నవరాత్రి మహోత్సవము లలో పందిరి వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు, సత్యనారాయణ స్వామి వ్రతాలు, అష్టోత్తర పూజలు, హోమములు జరుగుతాయి.అలానే వివిధ రంగాల్లో ప్రతిభ కనపర్చిన విద్యార్థిని విద్యార్థులకు అవార్డ్స్ కూడా అందజేయడం జరుగుతుంది. పాల్వంచ పట్టణం నందు గత 50 సంవత్సరాలు నుండి మొట్టమొదటిసారిగా గణపతి నవరాత్రుల మహోత్సవములు నిర్వహిస్తున్న ఘనత వర్తక సంఘానికే చెందుతుంది అని ఉత్సవ కమిటీ అధ్యక్షులు చలవాది ప్రకాష్ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పెండ్యాల కృష్ణమూర్తి,ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి గూడెపు శ్రీనివాస్, ఉప్పల వెంకటేశ్వర్లు, పీపుల్స్ ఫుట్వేర్ వెంకటేశ్వర్లు,గర్రె శివ, శ్రీనివాస్,మహేశ్వరి సత్యనారాయణ,సంపత్ కుమార్ మంత్రి,నెమలిపురి ఉపేందర్,పెండ్యాల రాము,కొత్తగుండ్ల కుటుంబరావు, సుబ్బలక్ష్మి దంపతులు, ప్రవీణ్, పూనాం, రాకేష్, చిరునోముల ప్రసాద్, నాగరాజు,పండు, బండారు శ్రీనివాసరావు, రామకృష్ణ,యూసుఫ్, మార్వాడి సోదరులు పాల్గొన్నారు.

ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి. ఉత్సవాలు.

నివాస్ న్యూస్. ప్రతినిధి.నారాయణపేట జిల్లా: మక్తల్ మున్సిపాలిటీ. గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో. సర్దార్ వల్లభాయ్ పటేల్ మార్గ్ మక్తల్ చెరువు కట్ట ఆంజనేయస్వామి దేవాలయం దగ్గరలో. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్. 375 వ జయంతి ఉత్సవాలకు. ముఖ్యఅతిథిగా బీసీఐక్య వేదిక తెలంగాణ.రాష్ట్ర అధ్యక్షులు. కె. రామాంజనేయులు గౌడ్ హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్. సామాన్య గౌడ కుటుంబంలో జన్మించి. కల్లుగీత వృత్తిని చేస్తూ మొగులాయి.దౌర్జన్యాలకు సహించలేక. సబ్బండ వర్గాలను ఏకం చేసి పోరాడి గోల్కొండ కోటను జయించిన సర్దార్ సర్వాయి పాపన్న. జన హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన వీరుడు స్వతంత్ర రాజ్యాన్ని ఏలిన పాపన్న రారాజు స్వతంత్ర రాజ్యాన్ని ప్రకటించినబహుజన చక్రవర్తి సమాజ సమానత్వం కోసం పోరాడిన బడుగు బలహీన వర్గాలకు నాయకత్వం అందించిన గొప్ప పోరాటయోధుడు పేద ప్రజల కోసం ప్రాణాత్యాగం చేసిన గొప్ప పోరాట యోధుడు. పాలక ప్రభుత్వాలు పాపన్న చరిత్రను భావితరాలకు అందించేలా పాఠ్యాంశాలలో చేర్చాలని. బలహీన వర్గాలు పాపన్న పోరాటస్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. బీసీఐక్యవేదిక రాష్ట్ర కోశాధికారి. జి.రంగప్ప యాదవ్ గౌడ జనహక్కుల పోరాట సమితి మోకు దెబ్బ నారాయణపేట జిల్లా అధ్యక్షులు.కె సత్యనారాయణ గౌడ్ జిల్లా గౌరవ సలహాదారులు. కె. నర్సిములు గౌడ్ శివన్న గౌడ్ కిష్టయ్య గౌడ్ కె. నాగరాజ్ గౌడ్ లక్ష్మయ్య గౌడ్ శ్రీకాంత్ గౌడ్ .పి. నర్సింహులు గౌడ్ బాలరాజు గౌడ్ యాదయ్య గౌడ్ వెంకటేష్ గౌడ్ . తదితరులు పాల్గొన్నారు

జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఛాంపియన్‌షిప్ పోటీలు: జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కె.మహిధర్



HADRADRI KOTHAGUDEM DISTRICT ATHLETICS ASSOCIATION

Affiliated to Telangana Athletic Association,District Youth & Sports Office,District Olympic Association Reg. No. 15 of 2017
Office Correspondence: H.No.23-1-76/A/1,Srinivasa Colony,Palvancha Pin:507115 Phone:9440116108
Mail:kothagudemathletics@gmail.com; Blogger:kothagudemathletics.blogspot.com

President	Treasurer	General Secretary
SADHU KRISHNA	BHANUMANTHA RAO	K.MAHIDHAR

SANCTION:Athletic dept | Dated 18.08.2025

CIRCULAR

We are glad to inform you that the Bhadradri Kothagudem District Athletic Association is proposed to conduct DISTRICT JUNIOR ATHLETICS CHAMPIONSHIP on 22.08.2025 at Telangana Social Welfare Residential School Ground,Mandapalli, Dammapeta Mandal to pickup Bhadradri Kothagudem District Athletic Teams to take part in 11th Telangana State Junior Athletics Championship to be held from 30th &31st August 2025 at Palamuru University,Mahabubanagar.

The following event will be conducted for various age groups:-

Boys & Girls Under14Years	Boys & Girls Under16Years	Boys & Girls Under18Years	Boys & Girls Under20Years
60M	60M	100M	100M
400M	600M	400M	400M
Long Jump	Shot put	1500M	1500M
Shot put	Long Jump	Shot put	Shot put
		Long Jump	Long Jump

GENERAL:-
1) This Championship is open to all for Bhadradri Kothagudem District athletes only.
2) No Entrie fee for participation
3) First Three Places Winners will be presented with Merit Certificates and Medals.
4) The Athletes are advised to take part in their correct age group only and athletes should bring their age proof certificate before age verification committee.
5) Boys & Girls (U-14) : Born between 16.10.2011 to 14.10.2012
6) Boys & Girls (U-16) : Born between 15.10.2009 to 14.10.2011
7) Boys & Girls (U-18) : Born between 15.10.2007 to 14.10.2009
8) Boys & Girls (U-20) : Born between 15.10.2005 to 14.10.2007
9) The athletes are advised to report on 22.08.2025 at 8 am at the venue and for further Details contact Shri P.Nagender ,Athletic Coach , 8328616737,

Yours Sincerely,

K.MAHIDHAR,M.A.,MB.,B.PEd.,PhD
General Secretary,
Bhadradri Kothagudem District Athletics Association

నివాస్ న్యూస్ కొత్తగూడెం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 22వ తేదీ ఉదయం 8 గంటలకు, దమ్మపేట మండలంలోని మందలపల్లి తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ గ్రౌండ్స్ లో జిల్లా జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ జరుగుతుందని,జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కె. మహిధర్ తెలిపారు. ఈ ఎంపికల్లో 14,16,18 మరియు 20 సంవత్సరాల లోపు బాలబాలికలు పాల్గొనవచ్చును.ఇందులో 60,100,400,1500 మీటర్ల పరుగు పందెం లాంగ్ జంప్, షాట్‌పుట్,ట్రైఅథ్లాన్,పోటీలు నిర్వహించబడనున్నాయి. విజేతలకు మెరిట్ సర్టిఫికెట్లు మరియు మెడల్స్ అందజేయ బడతాయని,అలాగే ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఈ నెల 30వ తేదీన మహబూబ్ నగర్ లో జరగబోయే రాష్ట్ర జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ కి ఎంపిక చేసి పంపుతామని ఆయన వెల్లడించారు.జిల్లాలోని అథ్లెట్లు ఈ నెల 22వ తేదీ ఉదయం 8 గంటలకు తప్పనిసరిగా హాజరై, సోషల్ వెల్ఫేర్ స్కూల్ ఫిజికల్ డైరెక్టర్ శ్రీ గోపాల్ (కాంటాక్ నెంబర్ 9505898280) వద్ద రిపోర్ట్ చేయాలని సూచించారు. మరిన్ని వివరాలకు జిల్లా అథ్లెటిక్స్ కోచ్ పీ.నాగేందర్ కాంటాక్ట్ నెంబర్ 8328616737 ను సంప్రదించవచ్చునని తెలిపారు.

పాపన్న గౌడ్ విగ్రహ ఏర్పాటుకు సీఎం శంకుస్థాపన చేయడం పట్ల హర్షం.

గౌడ సంఘం జిల్లా కన్వీనర్ బిజ్వార్ మహేష్ గౌడ్.

నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.ట్యాంక్ బండ్ పై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఏర్పాటుకు సీ.ఎం రేవంత్ రెడ్డి సోమవారం శంకుస్థాపన చేయడం పట్ల గౌడ సంఘం జిల్లా కన్వీనర్ బిజ్వార్ మహేష్ గౌడ్ సోమవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.బహుజనుల కోసం మొఘలులతో పోరాటం చేసిన యోధుడు సర్వాయి పాపన్న అని,ఆయన ఖిలాషాపురంలో నిర్మించిన కోటను సంరక్షించి పర్యాటక క్షేత్రంగా చేయాలని ముఖ్యమంత్రి సూచించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.20 సంవత్సరాలుగా నిరంతరం పాపన్న చరిత్రను తెలియజేయడానికి ప్రభుత్వాలను తాము ఎన్నో సందర్భాల్లో కలవడం సర్దార్ పాపన్న జయంతి,వర్ధంతిలను అధికారికంగ నిర్వహించాలని విన్నవించడం,అది ప్రభుత్వం అంగీకరించడం అభినందనీయమన్నారు.ప్రస్తుతమున్న డిమాండ్ జనగాం జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ జిల్లాగా ప్రకటిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఎలక్షన్ మేనిఫెస్టోలో పొందుపరిచిందని అట్టి విషయాన్ని ప్రస్తుతం ప్రభుత్వానికి మరోసారి గుర్తు చేస్తున్నామని తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ చేసిన స్ఫూర్తితోనే సర్దార్ సర్వాయి పాపన్న స్ఫూర్తి కేంద్రం కూడా ఏర్పాటు చేస్తూ,పాపన్న గౌడ్ 365 సంవత్సరాల క్రితం మొఘల్ చక్రవర్తిని గడగడలాడించి బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారం అందించిన చరిత్రను,పోరాట స్ఫూర్తిని వెలుగులోకి తీసుకురావడానికి పాఠశాల పాఠ్యపుస్తకాల్లో పూర్తిస్థాయిలో పొందుపరిచి విద్యార్థిని,విద్యార్థులకు అవగాహన కల్పించాలని అదేవిధంగా ఆయన జయంతి,వర్ధంతిలకు ప్రభుత్వ సెలవుగా ప్రకటించాలని మహేష్ గౌడ్ డిమాండ్ చేశారు.

పైర్ల మనుగడ ప్రశ్నార్థకం

గుంటూరు జిల్లాప్రతినిధి : కృష్ణా తీరాన్ని ఈ ఏడాది ముంపు సమస్య వెంటాడుతోంది. ఈ ఏడాది సాగు చేసిన విస్తీర్ణమే తక్కువ కాగా సాగు చేసిన పైర్లు ఏమేరకు నిలదొక్కుకుంటాయన్నదీ ప్రశ్నార్థకంగా మారింది. ఇప్పటికే డెల్టా పరిధిలో 70 వేల ఎకరాల్లో వరి పైరు దెబ్బతింది. ఇంత వరకు ప్రభుత్వం ఈ అంశంపై ఎటువంటి నష్టపరిహారం ప్రకటన చేయలేదు. కొన్ని పంటలు తిరిగి నిలదొక్కుకోగా సోమవారం సాయంత్రం నుంచి తీర ప్రాంతంలోని గ్రామాలకు మళ్లీ ముంపు సమస్య ఏర్పడింది. శ్రీశైలం నుంచి విడుదల చేసిన నీటి ప్రవాహం ఒక్కసారిగా పెరిగింది. దీంతో నాగార్జున సాగర్, పులిచింతల, ప్రకాశం బ్యారేజికి వరద నీరు భారీగా వస్తోంది. మరోవైపు జిల్లాలో వర్షాలు కొనసాగుతున్నాయి. బంగాళాఖాతంలో వాయుగుండం ప్రభావంతో బుధవారం వరకు భారీ వర్షాలు కొనసాగే అవకాశాలు కన్పిస్తున్నాయి. శ్రీశైలం నుంచి 4.03 లక్షల క్యూసెక్కులు దిగువకు విడుదల కాగా సాగర్‌కు 3.05 లక్షల క్యూసెక్కుల ప్రవాహం చేరింది. సాగర్ నుంచి 2.67 లక్షల క్యూసెక్కులు విడుదల చేయగా పులిచింతలకు 2.94 లక్షల క్యూసెక్కులు చేరుతోంది. పులిచింతల నుంచి దిగువకు 3.65 లక్షల క్యూసెక్కుల ప్రవాహం విడుదల చేయడంతో మంగళవారం ఉ దయం ప్రకాశం బ్యారేజికి వరద ప్రవాహం మరింత పెరగనుంది. ప్రకాశం బ్యారేజి కి పులిచింతల నుంచే కాక ఖమ్మం,కృష్ణా జిల్లాల నుంచి వచ్చే ప్రవాహంతో మరింత పెరగనుంది.

దారుణం రిహాబిటేషన్ సెంటర్లో ఒక వ్యక్తిని దారుణంగా కొట్టి చంపిన రిహాబిడేషన్ సెంటర్ యజమాన్యం...

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండల్ నాగారం ఆగస్టు, 18 నివాస్ న్యూస్ ప్రతినిధి:– జ్యోతి రిహాబిటేషన్ సెంటర్ ఎస్వి నగర్ నాగారం లో దారుణం రిహాబిటేషన్ సెంటర్లో ఒక వ్యక్తిని దారుణంగా కొట్టి చంపిన రిహాబిడేషన్ సెంటర్ యజమాన్యం వివరాల్లోకి వెళ్తే వినాయక్ నగర్ కి చెందిన కృష్ణ అనే వ్యక్తిని గత సంవత్సరం తాగుడుకు బానిస అయ్యాడని జ్యోతి రిహాబిటేషన్ సెంటర్లో జాయిన్ చేయడం జరిగింది సంవత్సర కాలం పాటు కృష్ణ కు రిహాబిటేషన్ సెంటర్ వారు చికిత్స చేస్తున్నారని ఇప్పుడిప్పుడే మారుతున్నారని కృష్ణ భార్య తెలిపింది గత రెండు వారాల క్రితం కృష్ణ భార్య కృష్ణను చూడడానికి రిహాబిటేషన్ సెంటర్ కు వచ్చినప్పుడు కృష్ణ బాగానే ఉన్నారని తను మారతానని చెప్పడంతో ఇంకొక వారంలో వచ్చి ఇంటికి తీసుకెళ్తారని కృష్ణ భార్య తనతో చెప్పడం జరిగిందని అన్నారు తీరా ఉదయం రిహాబిడేషన్ సెంటర్ నుండి భాను అనే వ్యక్తి యజమాని తన తండ్రి చనిపోయారని కృష్ణ కూతురుకి ఫోన్లో తెలపగానే హుటా హుటిన రిహాబిటేషన్ సెంటర్ కి రాగానే తన భర్త కృష్ణుని భాను అనే వ్యక్తి అతి దారుణంగా కొట్టి చంపారని నా భర్తను నాకు నేను ఎలా పంపించాను అలా పంపియాలని బోరున ఏడుస్తూ ఆందోళన వ్యక్తం చేశారు అంతేకాకుండా రిహాబిటేషన్స్ సెంటర్లో ఉన్న పేషంట్లను కనుక్కోగా ఈ రిహాబిటేషన్ సెంటర్లో రోజు వారిని కచ్చితంగా కొడతారని ఇంకా మిగతా వారిని కూడా కొట్టడం జరిగిందని అన్నారు తీరా చూడగా భాను అనే వ్యక్తి పరారీలో ఉన్నట్టుగా తెలిసింది ఘటన స్థలానికి చేరుకున్న కీసర పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు పోస్టుమార్టం నిమిత్తం డెడ్ బాడీని గాంధీ హాస్పిటల్ కి తరలించడం జరిగింది. పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది....

బంజారా సాంస్కృతిక ఉత్సవాలతో దద్దరిల్లుతున్న వికాస్ నగర్ తీజ్ ఉత్సవాలు,

ఉత్సాహంగా చురుకుగా పాల్గొంటున్నా బంజారా బాలికలు ఆడబిడ్డలు, కుటుంబ సభ్యులు, డమోళి, తీజ్ నిమజ్జనానికి భారీ ఏర్పాట్లు చేస్తున్న వికాస్ నగర్ తీజ్ ఉత్సా కమిటీ.

హనుమకొండ, ఆగస్టు 18 న్యూస్

గత ఆరు రోజులుగా హనుమకొండ వికాస్ నగర్ లోనీ తీజ్ ప్రాంగణంలో నిర్వహిస్తున్న బంజారా తీజ్ ఉత్సవాలు పట్టణ ప్రజలను ఆకట్టుకుంటున్నాయి. బంజారాల సాంప్రదాయ సాంస్కృతిక కార్యక్రమాలతో తీజ్ తేజ్ ప్రాంగణం దద్దరిల్లి పోతుందని మీరు ఆకులు చెప్పారు. ఉత్సాహంగా చురుకుగా బంజారా బాలికలు ఆడబిడ్డలు కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ ఉత్సవాలను తిలకిస్తున్నారని సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని ఆనందంగా గడుపుతున్నారని తీజ్ జ్ ఉత్సవ కమిటీ సభ్యులు చెప్పారు. రోజురోజుకు సందర్శకుల సంఖ్య పెద్ద మొత్తంలో పెరుగుతుందని ప్రజల ఆధారాభిమానాలు పొందుతున్నారని తెలిపినారు.ఆరు రోజులుగా వికాస్ నగర్ తీజ్ ప్రాంగణంలో నిర్వహిస్తున్న బంజారా తీజ్ ఉత్సవాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నయని 200 బుట్టిలలో వేసిన గోధుమలు మొలకెత్తి అందరిని ఆహ్లాద పరుస్తున్నాయనీ తీజ్ ప్రకృతి పండుగ శోబిబిల్లుతు సాగుతుండడం మహా ఆనందంగా ఉన్నట్లు కమిటీ నిర్వాహకులు తమ సంతోషాన్ని ఆనందాన్ని వ్యక్త పరుస్తున్నారు. 20 తారకున దమోలి మరియు ఈనెల 21తో ముగియనున్న తీజ్ ఉత్సవాలను వేలాది మందితో తీజ్ నిమజ్జన కార్యక్రమాన్ని మహా ర్యాలీగా నిర్వహించి పూర్తి చేస్తామని స్పష్టం చేస్తామని అందుకు భారీ ఏర్పాట్లను చేస్తున్నట్లు వికాస్ నగర్ బంజారా తీజ్ ఉత్సా కమిటీ నాయకులు వీఎన్ నాయక్, జాటోత్ కిషన్ నాయక్, గుగులోత్ వీరమ్మ గోపి సింగ్ నాయక్, వాంబుడోత్ వీరన్న నాయక్, వాంకుడోత్ అమ్మనాయక్, ధరం సోత్ అనసూయ, లావుడియా రాజు నాయక్, బానోత్ వసంత్ నాయక్, పోరికా అర్పిత, మూడు రమేష్ నాయక్, అజ్మీరా వెంకట్ నాయక్, జాటోత్ సమ్ములాల్ నాయక్, మాలోత్ రఘురాం నాయక్, పోరిక రామన్న నాయక్, భూఖ్య శ్రావణ్ నాయక్, బానోత్ దిలీప్ నాయక్, బానోత్ ప్రవీణ్ నాయక్, బానోత్ సోనీ, పోరికా రమేష్ నాయక్, బానోత్ భాస్కర్ నాయక్, లావుడియా శ్రీను నాయక్, ధరావత్ బాలు నాయక్ తదితరులు తెలియజేశారు....

నెల్లూరు అరుణ బయటకు రావాల్సింది చాలా ఉంది !

ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 18

వైఎస్ఆర్‌సీపీ అధికారంలో ఉన్నప్పుడు.. విజయవాడలో ఓ జేబుదొంగల కుటుంబానికి కార్పొరేటర్ టిక్కెట్ ఇచ్చారు. గెలిచిన తర్వాత కూడా ఆ కుటుంబం తమ వృత్తిని మానుకోలేదు. ఓ టీడీపీ సభలో జేబులు కొడుతూ దొరికిపోయారు. కేసులు అయ్యాయి. అప్పుడు వాళ్ల బ్యాక్ గ్రౌండ్ చూసి.. వైసీపీ స్ట్రాటజీ అదేనని అందరూ బిత్తరపోయారు. చిన్న చిన్న నేరస్తుల నుంచి పై స్థాయి వరకూ నేర మనస్థత్వం ఉన్న వారిని రాజకీయంగా ప్రోత్సహించడం ఆ పార్టీ స్ట్రాటజీలో ముఖ్యం. నెల్లూరు లేడీ డాన్ గా ఇప్పుడు అందరికీ తెలిసిపోయిన అరుణకూ అలాగే ప్రోత్సాహం లభించింది. ఆమె చెలరేగిపోయారు.

వైసీపీ నేతగా ఎదిగిన అరుణ

నెల్లూరు అరుణ వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత దిశ యాప్ ప్రచారకురాలి అవతారం ఎత్తింది. ఆమె చేస్తున్న దందాలతో వైసీపీ నేతలు ఫిదా అయ్యారు. వారి సహకారంతో పోలీసు ఉన్నతాధికారులతో చనువు పెంచుకున్నారు. పోలీసులకే ఎలాంటి పనిని అయినా చేసిపెట్టే స్థాయికి వెళ్లారు. ఆమె ఎంత రేంజ్ కు వెదికారంటే.. ఓ ఖైదీని ఆస్పత్రికి పిలిపించుకుని పోలీసుల్ని కాపలా పెట్టుకుని ఆ ఖైదీతో సంసారం చేసేంత స్థాయికి ఎదిగారు. ఆ వీడియోలు వెలుగులోకి రావడంతో ఇప్పుడు రాష్ట్రం అంతా ఆశ్చర్యపోతోంది.

వైసీపీ మాజీ మంత్రి కుమారుడి పని

ఇద్దరు ఐపీఎస్‌లు వద్దని చెప్పినా నేరుగా హోంశాఖ కార్యాలయం నుంచి పెరోల్ జీవోను రిలీజ్ చేయించుకోవడం వెనుక పెద్ద తలకాయ ఎవరో ఉండి ఉంటారని సులువుగా ఊహిస్తారు. ఓ వైసీపీ మాజీ మంత్రి కుమారుడు ఈ పని చేసి పెట్టినట్లుగా సచివాలయ వర్గాలు ఓ అంచనాకు వచ్చాయి. ఈ విషయంలో పెద్ద మొత్తంలో డబ్బులు కూడా చేతులు మారినట్లుగా తెలుస్తోంది. తాను పదకొండు లక్షలు ఇచ్చినట్లుగా అరుణ ఈ అంశంలో చెబుతున్నట్లుగా తెలుస్తోంది. అరుణ ఒకప్పుడు చిన్న బొతిక్ నడుపుకునేవారు. ఆమే నేర మనస్థత్వంతో.. రౌడీలతో పరిచయాలు పెంచుకుని సెటిల్మెంట్లు చేస్తున్నారు. దానికి మనుషుల్ని అసువుగా చంపే%%శ్రీకాంత్ అనే రౌడీతో పరిచయాలు పెంచుకుని ఆ పని చేస్తోంది.

మొత్తం తీగ లాగుతున్న అధికారులు

అసలు వైసీపీ హయాంలో ఈ అరుణ ఏం చేసింది.. ఇప్పుడు మళ్లీ ఏం చేస్తోంది అనేది అధికారులు పూర్తి స్థాయిలో ఆరా తీస్తున్నారు. పాత దందాలు, సెటిల్మెంట్లు, సహకరించిన అధికారులు.. ఇలా జాబితా మొత్తం రెడీ చేస్తున్నారు. బాగోతం అంతా బయట పెట్టి కఠిన చర్యలు తీసుకోనున్నారు.

కర్ని వెళ్లే దారిలో రాకపోకలను నిలిపివేయండి

జిల్లా కలెక్టర్ సిక్తా.పట్నాయక్

నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.మక్తల్ మండలం కర్ని గ్రామానికి వెళ్లే దారిలో కల్వర్టుపై పారుతున్న వరద నీటి ఉద్ధృతి తగ్గే వరకు ప్రజల రాకపోకలను నిలిపి వేయాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం కల్వర్టుపై పారుతున్న వరద నీటి ప్రవాహాన్ని పరిశీలించారు. కల్వర్టుకు ఇరువైపుల సిబ్బందిని ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎగువన ఉన్న గ్రామాల చెరువులు నిండి అలుగు పారుతుండటంతో నీరు ప్రవాహిస్తోందన్నారు.

రైతులకు న్యాయం చేయండి కలెక్టర్కు వినతి పత్రం అందజేత

సంగారెడ్డి జిల్లా నివాస్ న్యూస్ఆగస్ట్ 18

సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య కు రైతులు అందరు కలిసి మాకు న్యాయం చేయాలంటూ వినతిపత్రం అందించడం జరిగింది జిన్నారం గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 1 జంగంపేట్ 376 కి సంబంధించిన గ్రామస్తులు మాకు న్యాయం చేయాలంటూ గత ప్రభుత్వ హయంలో 180 ఎకరాలు తీసుకున్న విషయం అందరికీ తెలిసిందే మా భూములు మాకు ఇస్తారా లేదా 600 గజాల హెచ్ఎండి లేఔట్ చేసి ఇస్తారా ఎమ్మార్వో ఎమ్మెల్యే ఆర్డీవో హెచ్ఎండి అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని కలెక్టర్కు తెలపడం జరిగింది. నాలుగు సంవత్సరాలు గడిచిన ఫలితం శూన్యమైందని వారి ఆవేదన తెలిపారు ఈ కార్యక్రమంలో జిన్నారం మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి శ్రీనివాస్ గౌడ్ శ్రీకాంత్ గౌడ్ శ్రీధర్ గౌడ్ బ్రహ్మేంద్ర గౌడ్ శ్రీకాంత్ రమేష్ శ్రీనివాస్ విట్టల్ పోచయ్య రమేష్ బిక్షపతిమాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి,శ్రీనివాస్ గౌడ్,అంజి రెడ్డి,బ్రహ్మేందర్ గౌడ్,శ్రీధర్ గౌడ్,శ్రీకాంత్ గౌడ్, నిఖిల్ గౌడ్ మేదరి విట్టల్,నీలం వెంకటేష్,మేదరి రమేష్,కొరబోయిన పోచయ్య,బాల్ రాజ్,యాదయ్య,కంది నర్సింగ్ రావు,శ్రీకాంత్,మల్లేష్,సమయ్య,మేదరికృష్ణ,నర్సింహ,నరేష్,శ్రీను,సాయులు తదితరులు ఉన్నారు భారీ ఎత్తున బాధిత రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

అత్యంత విషాదం..

ఉప్పల్ పీఎస్ పరిధి రామంతపూర్ గోకులే నగర్ లో శ్రీకృష్ణ శోభాయాత్రలో అపశృతి

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 18

శోభాయత్రా ముగింపు దశలో కరెంట్ షాక్ తో ఐదుగురు వ్యక్తులు అక్కడికక్కడే మృతిమరో నలుగురకి గాయాలు. స్థానిక మ్యాట్రిక్స్ ఆస్పత్రికి తరలింపు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలలో బాగంగా శ్రీకృష్ణ శోభాయాత్ర ముగింపు సమయంలో రథాన్ని తీసుకెళ్లే వెహికిల్ ఆగిపోవడంతో, ఓ పది మంది రథాన్ని నెడుతున్న క్రమంలో రథం పైన ఉన్న విద్యుత్ తీగలు రథానికి తాకడంతో జరిగిన సంఘటన, సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఐదుగురు మృతదేహాలను మాట్రిక్స్ హాస్పిటల్ నుండి గాంధీ మార్చురీకి తరలించిన పోలీసులు. గాయాలైనా వారిలో ఒకరు మాట్రిక్స్ హాస్పిటల్లో చికిత్స పొందుతుండగా, మరొకరు నాంపల్లి లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించినట్లు తెలుస్తుంది. మరో ఇద్దరు స్థానికంగా చికిత్స పొందుతున్నట్లు తెలుస్తుంది మృతుల వివరాలు కృష్ణ అలియాస్ డైమండ్ యాదవ్(21 ఓల్డ్ రామంతపూర్), శ్రీకాంత్ రెడ్డి(35), సురేష్ యాదవ్(34 ఓల్డ్ రామంతపూర్), రుద్ర వికాస్(39 పద్మశాలి), రాజేంద్ర రెడ్డి(45)... ఘటన పై దర్యాప్తు చేస్తున్న పోలీసులు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

ఏకగ్రీవంగా సీపీ రాధాకృష్ణ ఉపరాష్ట్రపతి ఎన్నిక?

ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 18

ఉపరాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణ ఎన్నిక ఏకగ్రీవం కోసం ఎన్డీయే ప్రయత్నాలు ప్రారంభించింది. ఇప్పటికే ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ మాట్లాడారు. మరోవైపు రాజ్నాథ్ సింగ్తో సీనియర్ కేంద్ర మంత్రులు కీలక సమావేశం నిర్వహించారు. ఇతర పార్టీల నాయకులతో సైతం సీపీ రాధాకృష్ణ ఏకగ్రీవ ఎన్నిక కోసం బీజేపీ ముఖ్య నేతలు మాట్లాడుతున్నట్లు తెలుస్తోంది.

ఢిల్లీలో నేడు కేంద్రమంత్రులను కలవనున్న మంత్రి నారా లోకేష్.

పెండింగ్ ప్రాజెక్ట్ లపై నేడు ఢిల్లీలో కేంద్రమంత్రులతో లోకేష్ భేటీ.

ఢిల్లీ/ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 18

కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్? తో భేటీకానున్న నారా లోకేష్.ఏపీకి సెమీకండక్టర్ యూనిట్ మంజూరుకు ధన్యవాదాలు తెలపనున్న లోకేష్. కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కలవనున్న మంత్రి నారా లోకేష్.. పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరీతో భేటీకానున్న లోకేష్. ఓడరేవులు, జలరవాణా మంత్రి శర్బానంద సోనోవాల్?తో భేటీకానున్న లోకేష్.వాణిజ్య, రిశ్రమల మంత్రి పీయూష్ గోయల్?తో భేటీకానున్న లోకేష్. విదేశాంగశాఖ మంత్రి జైశంకర్ తో భేటీకానున్న మంత్రి లోకేష్. ప్రభుత్వ ప్రతిపాదనలను కేంద్రమంత్రులకు అందించనున్న మంత్రి లోకేష్.

నేడు భారత్కు రానున్న చైనా విదేశాంగ మంత్రి

ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 18

భారత్కు చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యి సోమవారం రానున్నారు. ఈ మేరకు రెండ్రోజుల పాటు చైనా విదేశాంగ మంత్రి భారత్లో పర్యటించనున్నారు. తూర్పు లద్దాఖ్లోని గల్వాన్లో ఇరు దేశాల మధ్య ఘర్షణతో స్తంభించిన భారత్-చైనా దౌత్య సంబంధాల పునరుద్ధరణపై చర్చలు జరగనున్నాయి. భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోబాల్, విదేశాంగ మంత్రి జైశంకర్ సహా పలువురు మంత్రులతో సమావేశమవ్వనున్నట్లు సమాచారం.

యూరియాను వెంటనే విడుదల చేయాలని పార్లమెంట్ హౌస్ బైట నిరసన తెలిపిన మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్.

న్యూ డిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 18

న్యూఢిల్లీ పార్లమెంట్ తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన 3.5 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈరోజు పార్లమెంట్ హౌస్ బైట నిరసన తెలిపిన తెలంగాణ రాష్ట్ర ఎంపీలు పోరిక బలరాం నాయక్ మల్లు రవి , చామల కిరణ్ కుమార్ రెడ్డి గడ్డం వంశీ కృష్ణ అనంతరం ఎంపీ బలరాం నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రైతులకు యూరియా కొరతపై కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోంది అని అన్నారు.స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇప్పటికే కేంద్రమంత్రివర్యులు జేపీ నడ్డా ని కలిసి విన్నవించినా,బలరాం నాయక్ పలుమార్లు లేఖలు రాసినా స్పందించినప్పటికీ యూరియా కొరతను తీర్చలేదు. తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన 3.5 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ, రేపు పార్లమెంట్లో వాయిదా తీర్మానం ఇవ్వడంతో పాటు, మకర్ ద్వార్ వద్ద నిరసన తెలపనున్నాము అని తెలిపారు. రైతుల హక్కుల కోసం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎల్లప్పుడూ పోరాడుతుంది. రైతులకు పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది అని అన్నారు...

రామంతాపూర్ బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.5లక్షల ఎక్స్ గ్రేషియా

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 18 హైదరాబాద్ రామంతాపూర్ విద్యుత్ షాక్ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించింది. మృతుల కుటుంబాలను ఆదుకునేందుకు పరిహారం ప్రకటించింది. మృతులకు ఒక్కొక్కరికి ఐదు లక్షలు చొప్పున ఎక్స్ గ్రేషియా ఇస్తామని ప్రకటించారు. గాయపడ్డ వారికి వైద్య ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుందన్నారు హామీ ఇచ్చింది. సోమవారం ఘటన జరిగిన కొద్ది గంటల్లో మంత్రి శ్రీధర్ బాబు ఈ ప్రకటన చేశారు. మృతులకు కుటుంబాలకు రూ.5లక్షలు ఎక్స్ గ్రేషియా, గాయపడ్డ వారికి వైద్యం ఖర్చులు పూర్తిగా ప్రభుత్వమే భరిస్తుందని మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు. రామంతా ఘటన చాలా బాధాకరం.. చనిపోయినవారి కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నాను. మరో 100 మీటర్లలో శోభాయాత్ర ముగుస్తుందనగా ఈ విషాద ఘటన జరగడం దురదదృష్టకరం అన్నారు. కేబుల్ వైర్ ద్వారా కరెంట్ సరఫరా కావడం వల్లే ఈ ప్రమాదం జరిగినట్టు అధికారులు చెబుతున్నారు. ఈ ఘటనపై హైదరాబాద్ కలెక్టర్ ఆధ్వర్యంలో పూర్తి విచారణకు ఆదేశించినట్లు మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు. రిపోర్టు వచ్చాక తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు. మరోవైపు గ్రేటర్ హైదరాబాద్ లో కేబుల్ వైర్లపై స్పెషల్ డ్రైవ్ కు ఆదేశాలు జారీ చేశారు మంత్రి శ్రీధర్ బాబు.. కేబుల్ వైర్లు, కరెంట్ వైర్లు కలిసి ఉండటం వల్ల ప్రమాదాలకు ఎక్కువ అవకాశం ఉన్నందున స్పెషల్ డ్రైవ్ లో పరిష్కారానికి మార్గం వెతకాలని ఆదేశించారు.

నేడు ఢిల్లీలో ఇండియా కూటమి భేటీ!

ఉపరాష్ట్రపతి అభ్యర్థిపై కసరత్తు

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 18ఇండియా కూటమి సోమవారం సమావేశం కానుంది. ఢిల్లీలో ఉదయం 11 గంటలకు ప్రతిపక్ష నేతలంతా భేటీకానున్నా రు. ఈ సమావేశంలో ఉపరాష్ట్రపతి అభ్యర్థి ఎంపికపై చర్చించనున్నా రు. ఇప్పటికే ఎన్డీఏ కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిని ప్రకటించింది. మహారాష్ట్ర గవర్నర్ సీపీ. రాధాకృష్ణన్ను ఉపరాష్ట్ర పతి అభ్యర్థిగా ఎన్డీఏ కూటమి ఎంపిక చేసింది. ఈ నేపథ్యంలో ప్రతిపక్షం కూడా తమ అభ్యర్థిని నిలబెట్టాలని భావిస్తోంది. రాధాకృష్ణన్ను ధీటుగా ఎదుర్కొనే అభ్యర్థిని ఎంపిక చేయాలని విపక్షం భావిస్తోంది.వాస్తవానికి ఉపరాష్ట్రపతి పదవిని గెలిచే సామర్థ్యం ఎన్డీఏ కూటమికే ఉంది. సంపూర్ణ మద్దతు ఉంది. మిత్రపక్షాలను కలుపుకుని విజయం సాధించనుంది. అలాగే తటస్థంగా ఉండే బీఆర్ఎస్, వైసీపీ, బీజేడీ వంటి పార్టీల మద్దతును కూడా బీజేపీ కోరే అవకాశం ఉంది. గత ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థికే ఈ పార్టీలు మద్దతు ఇచ్చాయి. ఈ నేపథ్యంలో మరోసారి ఆ పార్టీల మద్దతు కోరే అవకాశం ఉంది. ఈ మేరకు బీజేపీ వ్యూహాలు రచిస్తోంది. అయితే ఎన్డీఏ కూటమికి గట్టి పోటీ ఇవ్వాలని ప్రతిపక్షం భావిస్తోంది. అంతేకాకుండా తమ ఐక్యతను కూడా చాటిచెప్పాలని ఆలోచన చేస్తోంది. ఈ నేపథ్యంలో ప్రతిపక్ష అభ్యర్థిని నిలబెట్టాలని ఆలోచన కలిగి ఉంది. రాజ్యసభలో బీజేపీకి 102 సీట్లు ఉన్నాయి. మిత్రపక్షాల సాయంతో ఆ సంఖ్య 132కు చేరింది. ఇక ఏడుగురు నామినేటెడ్ సభ్యులు ఉన్నారు. వీరు కూడా ఎన్డీఏకే మద్దతు ఇచ్చే అవకాశం ఉంది. దీంతో ఆ సంఖ్యా బలం 139కి చేరుతుంది. ఇక లోక్సభలో బీజేపీకి 240 మంది సభ్యులు ఉన్నారు. మిత్రపక్షాలతో కలిపి 293 మంది ఉన్నారు. దీంతో సులభంగా ఉప రాష్ట్రపతి పదవిని గెలుచుకోనుంది. ఇక ఇండియా కూటమిలో కాంగ్రెస్ నుంచి 99 లోక్సభ ఎంపీలు, డీఎంకే, తృణమూల్ కాంగ్రెస్, లెఫ్ట్ పార్టీల మద్దతు కలిపినా ఎన్డీఏ ఆధిపత్యాన్ని దెబ్బకొట్టడం కష్టం. అయినా కూడా తమ ఐక్యతను చాటి చెప్పాలని యోచిస్తోంది. సెప్టెంబర్ 9న ఉపరాష్ట్రపతి ఎన్నిక జరగనుంది. ప్రతిపక్షం అభ్యర్థిని నిలబెట్టకపోతే.. ఏకగ్రీవం అయ్యే అవకాశం ఉంది.

ఏపీ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ,

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 18పశ్చిమమధ్య,వాయువ్య బంగాళా ఖాతంలో అల్పపీడనం నేడు వాయుగుండంగా బలపడే అవకాశం రేపు మధ్యాహ్నానికి దక్షిణ ఒడిశా-ఉత్తరాంధ్ర తీరాలను దాటే అవకాశం అల్పపీడనం ప్రభావంతో ఇవాళ కోస్తాలో అక్కడక్కడ భారీ నుంచి అతిభారీ వర్షాలు, రాయలసీమ జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు శ్రీకాకుళం, విజయనగరం, మన్యం,అల్లూరి జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు విశాఖపట్నం,అనకాపల్లి, కాకినాడ జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. కోనసీమ,తూగో,పగో, ఏలూరు జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం మత్స్యకారులు వేటకు వెళ్ళరాదు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ది ప్రఖర్ జైన్, ఎండీ, విపత్తుల నిర్వహణ సంస్థ.

పైర్ల మనుగడ ప్రశ్నార్థకం

గుంటూరు :నివాస్ న్యూస్ ప్రతినిధి కృష్ణా తీరాన్ని ఈ ఏడాది ముంపు సమస్య వెంటాడుతోంది. ఈ ఏడాది సాగు చేసిన విస్తీర్ణమే తక్కువ కాగా సాగు చేసిన పైర్లు ఏమేరకు నిలదొక్కుకుంటాయన్నదీ ప్రశ్నార్థకంగా మారింది. ఇప్పటికే డెల్టా పరిధిలో 70 వేల ఎకరాల్లో వరి పైరు దెబ్బతింది. ఇంత వరకు ప్రభుత్వం ఈ అంశంపై ఎటువంటి నష్టపరిహారం ప్రకటన చేయలేదు. కొన్ని పంటలు తిరిగి నిలదొక్కుకోగా సోమవారం సాయంత్రం నుంచి తీర ప్రాంతంలోని గ్రామాలకు మళ్లీ ముంపు సమస్య ఏర్పడింది. శ్రీశైలం నుంచి విడుదల చేసిన నీటి ప్రవాహం ఒక్కసారిగా పెరిగింది. దీంతో నాగార్జున సాగర్, పులిచింతల, ప్రకాశం బ్యారేజికి వరద నీరు భారీగా వస్తోంది. మరోవైపు జిల్లాలో వర్షాలు కొనసాగుతున్నాయి. బంగాళాఖాతంలో వాయుగుండం ప్రభావంతో బుధవారం వరకు భారీ వర్షాలు కొనసాగే అవకాశాలు కన్పిస్తున్నాయి. శ్రీశైలం నుంచి 4.03 లక్షల క్యూసెక్కులు దిగువకు విడుదల కాగా సాగర్కు 3.05 లక్షల క్యూసెక్కుల ప్రవాహం చేరింది.

న్యూఢిల్లీలో కేంద్ర విదేశాంగ మంత్రి జైశంకర్ తో మంత్రి నారా లోకేష్ భేటీ.

ఢిల్లీ/ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 18

సింగపూర్ పర్యటన వివరాలు, అక్కడి ప్రభుత్వంతో జరిగిన చర్చలను కేంద్ర మంత్రికి వివరించిన నారా లోకేష్. ఏపీ యువతకు సాఫ్ట్ స్కిల్స్ లో శిక్షణ కోసం విశాఖపట్నంలో ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేసిన లోకేష్. విశాఖలో డేటా సిటీ అభివృద్ధికి కేంద్ర సహకారం కోరిన లోకేష్. డేటా సిటీ ఏర్పాటుతో భవిష్యత్తులో ఏపీ టెక్నాలజీ హబ్ గా ఎదుగుతుందని వెల్లడి. ఉపాధి అవకాశాలను మెరుగుపరచడానికి, నైపుణ్యం కలిగిన యువతను పెంచడానికి కేంద్ర సహకారం ఆవశ్యకతను నొక్కి చెప్పిన మంత్రి లోకేష్

అమిత్ షాతో డీకే అరుణ భేటీ!

ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 18

తెలంగాణ బీజేపీ కీలక నేత, మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ ఈ రోజు ఢిల్లీలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాతో భేటీ అయ్యారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నుంచి పలువురు బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలను బీజేపీ గూటికి తెచ్చేందుకు అరుణ ప్రయత్నిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే అమిత్ షాతో ఆమె భేటీ అయినట్లు తెలుస్తోంది.

విద్యార్థులకు సైన్స్ పై ఆసక్తి పెంచడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం

ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 18

విద్యార్థి విజ్ఞాన్ మంథన్ పేరుతో పరీక్ష నిర్వహించి ఉపకార వేతనాలు అందిస్తోంది. ఆన్ లైన్ లో నిర్వహించే ఈ పరీక్షకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమైంది.

6వ తరగతి నుంచి ఇంటర్ చదివే విద్యార్థులు ఈ పరీక్షలో పాల్గొనేందుకు అర్హులని, సెప్టెంబర్ 30 వరకు దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు.

వరద గుప్పిట్లో ములుగు జిల్లా మంత్రి సీతక్క

ములుగు జిల్లా నివాస్ న్యూస్ ఆగస్టు 18

గత వారం రోజుల నుండి విస్తారంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ములుగు జిల్లాలోని వాజేడు, వెంకటాపురం, మంగపేట మరియు ఏటూరునాగారం మండలాల్లోని కొన్ని గ్రామాల్లోని కాలనిలో ఇప్పటికే ఇండ్లలోకి నీళ్లు వస్తున్నాయి. కావున వారిని వెంటనే పునరావాస కేంద్రాల్లోకి చేరవేస్తూ, సురక్షిత ప్రాంతాల్లో ఉండేలా చర్యలు చేపట్టామని అన్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ప్రాణ మరియు ఆస్తి నష్టం జరగకుండా ఎప్పటికప్పుడు ముంపు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు చేర్చే విధంగా లి వరద గుప్పిట్లో ములుగు జిల్లామంత్రి సీతక్క. గత వారం రోజుల నుండి విస్తారంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ములుగు జిల్లాలోని వాజేడు, వెంకటాపురం, మంగపేట మరియు ఏటూరునాగారం మండలాల్లోని కొన్ని గ్రామాల్లోని కాలనిలో ఇప్పటికే ఇండ్లలోకి నీళ్లు వస్తున్నాయి. కావున వారిని వెంటనే పునరావాస కేంద్రాల్లోకి చేరవేస్తూ, సురక్షిత ప్రాంతాల్లో ఉండేలా చర్యలు చేపట్టామని అన్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ప్రాణ మరియు ఆస్తి నష్టం జరగకుండా ఎప్పటికప్పుడు ముంపు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు చేర్చే విధంగా అధికారులతో మాట్లాడుతూ పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశాము అని, ఇప్పటికే మేడారం జంపన్న వాగు, తుమ్మల వాగు, గోదావరి పరివాహక ప్రాంతాలు మరియు గోదావరి నది యొక్క తీవ్రతను పరిశీలించి, ముంపు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేస్తూ పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నామని అన్నారు. ప్రజలను అప్రమత్తం చేస్తూ పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నామని అన్నారు.

హైదరాబాద్ కూకట్‌పల్లిలో దారుణం,

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 18

ఇంట్లో ఒంటరిగా ఉన్న పన్నెండేళ్ల బాలిక హత్య కూకట్‌పల్లిలో ఘోరం జరిగింది. ఇంట్లో ఒంటరిగా ఉన్న పన్నెండేళ్ల బాలికను అత్యంత కిరాతకంగా హత్య చేశారు. తల్లిదండ్రులు ఆఫీస్‌లకు వెళ్లిన సమయంలో చిన్నారిని చంపేసి పరారయ్యారు. కూకట్‌పల్లి సంగీత్ నగర్‌లో ఈ దారుణం జరిగింది. పేరెంట్స్ ఇంట్లో లేని సమయంలో పన్నెండేళ్ల సహస్రాణి ను పొట్టనబెట్టుకున్నారు. హత్య గురించి తెలుసుకున్న స్థానికులు ఘటనా స్థలానికి భారీగా చేరుకున్నారు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు కూకట్‌పల్లి పోలీసులు ఘటనా స్థలానికి హుటాహుటీన చేరుకున్నారు పోలీసులు చెబుతున్న వివరాల ప్రకారం.. సహస్ర తల్లిదండ్రులు రేణుక, కృష్ణ ప్రైవేట్ ఉద్యోగులు. కొన్నాళ్లుగా కూకట్‌పల్లిలో నివసిస్తున్నారు. బాలిక తల్లిదండ్రులు ఉద్యోగ నిమిత్తం ఆఫీస్‌కు వెళ్లిన సమయంలో ఈ హత్య జరిగిందని తెలిపారు. కాగా, చిన్నారి మృతి పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. విగతజీవిగా ఉన్న తమ చిన్నారిని చూసి గుండెలవిసేలా రోధిస్తున్నారు. ఇంట్లో ఒకవేళ తమ కొడుకు కూడా ఉండి ఉంటే అతన్ని కూడా చంపేసేవారేమోనని చిన్నారి తల్లిదండ్రులు కన్నీరు మున్నీరవుతున్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు

జూరాల 17 గేట్లు ఓపెన్. పెరుగుతున్న వరద

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 18

గద్వాల కర్నాటక ప్రాజెక్ట్‌ల నుంచి నీటి విడుదల కొనసాగుతుండడంతో జూరాలకు 1.30 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తోంది. జూరాల ప్రాజెక్ట్ నీటి మట్టం 318.516 మీటర్లకు చేరుకోవడంతో 17 గేట్లను ఓపెన్ చేసి 1,20,938 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. అలాగే విద్యుత్ ఉత్పత్తి ద్వారా 38,309 క్యూసెక్కులు, లెఫ్ట్ కెనాల్‌కు 640, రైట్ కెనాల్‌కు 396 క్యూసెక్కులు కలిపి మొత్తం 1,58,329 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

మహిళల్లో నూతనోత్సాహాన్ని ఆహ్లాదాన్ని తెచ్చిన స్త్రీ శక్తి పథకం

రాష్ట్రంలోని 2.62 కోట్లు మంది మహిళలలకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన కానుక

రోజుకు 25 లక్షల మంది మహిళలు ఐదు రకాలకు చెందిన 74 శాతం బస్సుల్లో ఉచిత ప్రయాణం

ప్రయాణీకులభద్రత దృష్ట్యా కొండ ప్రాంతాల్లో మహిళలఉచిత బస్సుప్రయాణానికి అనుమతించలేదు

ప్రధాన ప్రతి పక్ష పార్టీ సభ్యులు అక్కసుతో చేస్తున్న విమర్శల్లో ఏమాత్రం నిజంలేదు

రాష్ట్ర మహిళా అభివృద్ధి /శిశు సంక్షేమం, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి

అమరావతి నివాస్ న్యూస్, ఆగస్టు 18

కూటమి ప్రభుత్వం "సూపర్ సిక్స్" హామీల్లో భాగంగా మహిళలకు ఇచ్చిన ఉచిత బస్సు ప్రయాణం హామీ అయిన "స్త్రీ శక్తి" పథకం మహిళల్లో నూతనోత్సాహాన్ని, ఆహ్లాదాన్ని తీసుకు వచ్చిందని రాష్ట్ర మహిళా అభివృద్ధి %ఉ% శిశు సంక్షేమం, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని 2.62 కోట్ల మహిళల గౌరవార్థం 79 వ స్వాతంత్ర్య దినోత్సవం నాడు ఇచ్చిన కానుక అన్నారు. ఈ పథకం రాష్ట్రంలో విజయవంతంగా అమలు అవుతున్నదని, రోజుకి దాదాపు 25 లక్షల మంది మహిళలు ఐదు రకాల ఆర్.టి.సి. బస్సుల్లో ఉచితంగా ప్రయాణిస్తున్నారని ఆమె తెలిపారు. సోమవారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో దాదాపు 50 శాతం మంది మహిళలే ఉన్నారని, వారి అభ్యున్నతిని, సంక్షేమాన్ని కాంక్షిస్తూ మరియు వారికి అన్ని రంగాల్లో సమాన అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో 'స్త్రీ శక్తి' పథకాన్ని రాష్ట్రంలో అమలు చేయడం జరుగుచున్నదన్నారు. ఏపీఎస్ఆర్టీసీకి ఉన్న మొత్తం బస్సుల్లో దాదాపు 74 శాతం అంటే 8,458 బస్సుల్లో రాష్ట్రంలోని మహిళలలు, ట్రాన్స్జండర్లు, బాలికలు రాష్ట్రంలో ఎక్కడి నుండి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించే అవకాశాన్ని చంద్రన్న ప్రభుత్వం కల్పించిందన్నారు. పల్లెవెలుగు (పి వి జి), అల్ట్రా పల్లెవెలుగు (యు పి వి జి), సిటీ ఆర్డినరీ, ఎక్స్ ప్రెస్, మరియు మెట్రో ఎక్స్ ప్రెస్ బస్సులలో మహిళల ఉచిత బస్సు ప్రయాణానికి అవకాశం కల్పించడం జరిగిందన్నారు. ఈ ఉచిత బస్సు ప్రయాణం ద్వారా దూర ప్రాంతాల్లో ఉద్యోగాలు చేసుకునే వెసులుబాటు మహిళలకు కలుగుతుందని, గ్రామీణ ప్రాంత మహిళలు, బాలికలు పట్టణాల్లో ఉన్నత చదువులు, ఇతర ఉద్యోగాలు చేసుకునే అవకాశం లభించిందన్నారు. రోజు వారీగా పనిచేసుకునే మహిళలకు, చిన్నపాటి మహిళా ఉద్యోగస్థులకు, విద్యార్థినులకు, చిరువ్యాపారులకు ఈ ఉచిత బస్సు ప్రయాణం వల్ల ప్రయాణ ఖర్చుల భారం తగ్గిపోయిందన్నారు. ఈ స్త్రీ శక్తి పథకాన్ని అమలు చేయడం వల్ల ప్రతి కుటుంబానికి ప్రయాణ ఛార్జీల రూపంలో నెలకు రూ. 2000 నుంచి రూ. 3000 వరకు ఆదా అవుతుందన్నారు. ఈ పథకం పేద కుటుంబాల్లో ఆర్థిక పొదుపును తీసుకురావడమే కాకుండా, శుభకార్యాలకు, ఆధ్యాత్మిక కేంద్రాలకు వెళ్లే, తీర్థయాత్రలు చేసే మహిళలు, వృద్ధులకు ఎంతో గానో ప్రయోజనకరంగా మారిందన్నారు. ఈ పథకాన్ని రాష్ట్రంలోని అన్ని పార్టీలు సమర్థిస్తుంటే, ఒక్క వైఎస్ఆర్సిపి కి చెందిన ప్రతినిధలు మాత్రమే లేనిపోని విమర్శలు చేయడం సరికాదన్నారు. ప్రయాణీకుల భద్రత దృష్ట్యా కొండ ప్రాంతాల్లోని ఘాట్ రోడ్లలో మహిళ ఉచిత బస్సు ప్రయాణానికి అనుమతించలేదన్నారు. ప్రధాన ప్రతి పక్ష పార్టీ సభ్యులు అక్కసుతో చేస్తున్న విమర్శల్లో ఏమాత్రం నిజంలేదని ఆమె స్పష్టం చేశారు. ఉత్తరాంధ్ర జిల్లాలో భారీ వర్గాల కారణంగా నేడు అంగన్ వాడీలు అన్నింటికీ శెలవును ప్రకటించడం జరిగిందన్నారు. భారీ వర్షాల పరిస్థితులను బట్టి మంగళవారం అంగన్ వాడీలకు శెలవు ఇచ్చేది, లేనిది కలెక్టర్లు నిర్ణయం తీసుకోవాలని ఆదేశించినట్లు ఆమె తెలిపారు. రానున్న మూడేళ్లలో డోలీ రహిత గ్రామాలుగా గిరిజన గ్రామాలను తీర్చిదిద్దుతామని మంత్రి తెలిపారు. తొలి ఏడాదిలో రూ. 7,500 కోట్ల బడ్జెట్ ను గిరిజన సంక్షేమానికి కేటాయించడం జరిగిందని, అందులో ఇప్పటికే రూ. 1,300 కోట్లను వెచ్చించి దాదాపు 60-70 శాతం గ్రామాలకు రోడ్ల సౌకర్యాన్ని కల్పించడం జరిగిందని, రానున్న ముడేళ్లలో గిరిజన గ్రామాలు అన్నింటికీ రోడ్ల కనెక్టివిటీని కల్పించేందుకు ప్రణాళికా బద్ధంగా చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె తెలిపారు.

డేంజర్ స్నాక్స్....మీరూ పరిశీలించండి

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 18

వీరఘట్టంఇటీవల కాలంలో చిన్న పిల్లల వైద్యుల వద్దకు రెగ్యులర్‌గా వస్తున్న పలు కేసులను పరిశీలిస్తే.. గ్యాస్ట్రిక్, కడుపులో నొప్పి, వాంతులు... ఇలా బయటపడుతున్నాయి. పిల్లలకు ఎందుకిలా ఈ విధమైన ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని పరిశీలిస్తే.. ఎక్కువగా రసాయనాలు, అధికంగా కారం, సాల్ట్ ఉన్న నాసిరకం చిరుతిళ్లు(స్నాక్స్) తినడం వల్లేనని వైద్యులు అభిప్రాయపడుతున్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రస్తుతం ఇటువంటి కేసులే చిన్నారుల్లో వెలుగు చూస్తున్నాయి. దీన్ని తల్లిదండ్రులు అంత సీరియస్‌గా పట్టించుకోకపోవడంతో బాల్యంలోనే చిన్నారుల శారీరక పెరుగుదల మందగిస్తోందని వైద్యులు చెబుతున్నారు. చిన్నారుల పాలిట చిరుతిళ్లు తయారు చేసే కంపెనీలు ప్రమాదకరంగా మారాయి. బ్రాండెట్ వాటి కంటే మెరుగైన ప్యాకింగ్ చేసి అందులో ఉన్న పదర్థాలను మాత్రం నాసిరకంగా తయారు చేసి మార్కెట్‌లో విచ్చలవిడిగా విక్రయిస్తున్నారు. నూనె మొదలు మసాలాల వరకు అన్నీ కల్తీ వస్తువులనే ఉపయోగిస్తుండడంతో వాటిని చిన్న చిన్నారులు అనారోగ్యం బారిన పడుతున్నారు.

జీరో వ్యాపారం

హైదరాబాద్, తూర్పుగోదావరి, అనంతపురం, విశాఖపట్నం తదితర ప్రాంతాల నుంచి నిత్యం చిరుతిళు (స్నాక్స్) ప్యాకెట్లు జిల్లాకు దిగుమతి అవుతున్నాయి. ఇక్కడ హోల్‌సేల్ వ్యాపారులు జిల్లాలో ఉన్న వేలాది దుకాణాలకు వీటిని విక్రయిస్తున్నారు. అంతేకాక ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వ్యాపారులు కూడా ఇటువంటి ప్యాకెట్లను ఇక్కడ విక్రయిస్తున్నారు. హోల్‌సేల్ షాపుల్లో ప్రతీ రోజూ రూ. లక్షల్లో చొప్పున ఏడాదికి రూ. కోట్ల వరకు స్నాక్స్ వ్యాపారం జరుగుతున్నట్టు గణాంకాలు చెబుతున్నాయి. ఇంతలా వ్యాపారం జరుగుతుండడంతో చిన్నపాటి కంపెనీలు కూడా పోటాపోటీగా ఆహార పదార్థాలను నాసిరకంగా తయారు చేస్తూ తక్కువ ధరలకు విక్రయిస్తున్నారు. వీటిపై ఇటు ఫుడ్ అండ్ సేఫ్టీ అధికారులుగానీ, అటు జీఎస్టీ అధికారులుగాని తనిఖీలు చేపట్టకపోవడంతో వారి వ్యాపారం మూడు పువ్వులు ఆరుకాయలుగా నడుస్తోంది. ఇప్పటికై నా అధికారులు స్పందించి నాసిరకం ఆహార పదార్థాలు విక్రయించే వారిపై చర్యలు చేపట్టి చిన్నారుల ఆరోగ్యాన్ని కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

నాసిరకం తినుబండారాల అమ్మకాలు యథేచ్ఛగా జరుగుతున్నాయి. అభం శుభం తెలియని చిన్నారులు ఆకర్షణీయంగా ఉన్న ఈ ప్యాకెట్లను చూసి కొనుక్కొని ఆరోగ్యాన్ని చెడగొట్టుకుంటున్నారు. చాలా పాఠశాలలు, వీధుల్లో ఉన్న చిరు దుకాణాల వద్ద నాసిరకం పదార్థాలను విక్రయిస్తున్నారు. తల్లిదండ్రులు సైతం పిల్లల మీద ప్రేమతో వాటిని కొని ఇస్తున్నారు. దీంతో పిల్లల ఆరోగ్యం ప్రమాదంలో పడుతోంది. ఇప్పటికై నా ఫుడ్ అండ్ సేఫ్టీ అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలి.

డేంజర్ స్నాక్స్..!

పర్రి కృష్ణమూర్తి,

ఉప విద్యాశాఖాధికారి, పాలకొండ

నాసిరకం చిరుతిళ్ల వల్ల చిన్నారులు త్వరగా అనారోగ్యం పాలవుతారు. కడుపు నొప్పితో పాటు ఇన్‌ఫెక్షన్లు బారిన పడటం ఖాయం. ఒక్కోసారి ఫుడ్ పాయిజన్ జరిగి తీవ్ర స్థాయిలో అనారోగ్యం పాలయ్యే అవకాశం ఉంది. త ల్లిదండ్రులు నాసిరకం తినుబండారాలను పిల్లలకు ఇవ్వకుండా జాగ్రత్త పడాలి.

డాక్టర్ జె. రవీంద్రకుమార్,

చిన్న పిల్లల వైద్య నిపుణులు

పార్వతీపురం మన్యం జిల్లాలో 1504 సర్కారు బడులు, 150 ప్రైవేటు పాఠశాలలు ఉన్నాయి. వీటిలో 95,658 మంది విద్యార్థులు ఉన్నారు. వీరితో పాటు అంగన్‌వాడీ కేంద్రాల్లో 3-6 ఏళ్లలోపు చిన్నారులు సుమారు 40 వేల మంది ఉన్నారు. జిల్లాలోని అన్ని గ్రామాలలో ప్రతీ వీధిలో కూడా చిన్నపాటి దుకాణాలలో చిరుతిళ్లను(స్నాక్స్) విక్రయిస్తున్నారు. వీరంతా హోల్‌సేల్ వ్యాపారుల దగ్గర లోకల్ ప్యాకింగ్‌లతో నాసిరకంగా తయారైన చిరుతిళ్ల ప్యాకెట్లను తక్కువ ధరలకు కొనుగోలు చేస్తున్నారు. నిత్యం పిల్లలు వీధుల్లో ఉండే బడ్డీ కొట్టులలో దొరికే నాసిరకం స్నాక్స్ తింటూ ఆరోగ్యాన్ని పాడు చేసుకుంటున్నారు. అంతేకాకుండా కొందరు వ్యాపారులు కాల పరిమితి ముగిసిన స్నాక్స్ కూడా య?థేచ్ఛగా విక్రయిస్తూ పిల్లల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్నారు.

మీ పిల్లలు అడిగిన వెంటనే వారి అల్లరిని చూసి తినుబండారాలు(స్నాక్స్) కొంటున్న తల్లిదండ్రులు ఆ ప్యాకెట్ల పైన ఉన్న వివరాలను పరిశీలించాలని అధికారులు సూచిస్తున్నారు. ముఖ్యంగా ప్యాకెట్లపై ఐఎస్ఓ మార్క్, తయారీ తేదీ, బెస్ట్ బిఫోర్ తేదీలను చూడాలని పేర్కొంటున్నారు. అలాగే ప్యాకెట్‌పై బ్యాచ్ నంబర్, కంపెనీ వివరాలు పక్కాగా ఉండాలి. ఇటువంటి వివరాలు లేకపోతే ఆ ప్యాకెట్లు కొనుగోలు చేయవద్దని, వెంటనే సమీపంలో ఉన్న రెవెన్యూ అధికారులకు లేదా ఫుడ్ కంట్రోల్ అధికారులకు సమాచారం ఇచ్చి నాసిరకం స్నాక్స్ అమ్మకాలను అరికట్టవచ్చునని అధికారులు చెబుతున్నారు.

ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే చర్యలు

నివాస్ న్యూస్ ప్రతినిధి యర్రగొండపాలెం : యర్రగొండపాలెం పట్టణ పరిధిలో ప్రభుత్వ భూముల ఆక్రమణపై రెవెన్యూ శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని తహశీల్దార్ డి మంజునాథరెడ్డి హెచ్చరించారు. అర్హులైన పేదలకు ప్రభుత్వం తరఫున ఇళ్ల స్థలాలను మంజూరు చేసే ప్రక్రియ కొనసాగుతుందని, అందువల్ల పేద ప్రజలు సచివాలయాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. అయితే ఎవరైనా ఇష్టానుసారంగా ప్రభుత్వ భూములను ఆక్రమించి రాళ్లు పాతుకొని ఇళ్లు నిర్మించుకుంటే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆక్రమణలపై తహశీల్దార్ పరిశీలన సోమవారం యర్రగొండపాలెం పట్టణంలోని సర్వే నెంబర్ 539లో తిరుమలగిరి కాలనీ సమీపంలో కొందరు వ్యక్తులు ప్రభుత్వ భూమిని ఆక్రమించి రాళ్లు పాతుకొని ఇళ్లు నిర్మించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని సమాచారం అందడంతో తహశీల్దార్ మంజునాథరెడ్డి అక్కడికి చేరుకున్నారు. రెవెన్యూ సిబ్బందితో కలిసి ఆ స్థలాన్ని పరిశీలించి, అక్కడ భూమి బాగుచేసుకుంటున్న వారిని ప్రత్యక్షంగా ప్రశ్నించారు. డబ్బులు వసూలు చేస్తున్నారన్న ఫిర్యాదుపై విచారణ ఈ సందర్భంగా కొందరు రెవెన్యూ సిబ్బంది డబ్బులు వసూలు చేసి పట్టాలు మంజూరుకు సహకరిస్తున్నారని వచ్చిన ఫిర్యాదు కూడా తహశీల్దార్ దృష్టికి వచ్చింది. ఆ ఫిర్యాదుపై ఆయన ప్రత్యక్షంగా విచారణ జరిపారు. అయితే తాము ఎవరికీ డబ్బులు చెల్లించలేదని స్థానికులు ఆయనకు తెలిపారు. అయినప్పటికీ ఇలాంటి ఫిర్యాదులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అర్హులైన పేదలకు న్యాయం చేస్తాం ఈ సందర్భంగా తహశీల్దార్ మంజునాథరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఇప్పటికే పేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టింది. అర్హులైన వారు సచివాలయాల ద్వారా దరఖాస్తులు చేసుకుంటే తామే సమగ్ర పరిశీలన చేసి వారికి స్థలాలు మంజూరు చేస్తాం. కానీ ప్రభుత్వ భూమిని ఎవరూ ఆక్రమించరాదని అన్నారు. అలాంటి సందర్భాల్లో మాత్రం చట్టపరమైన చర్యలు తీసుకుంటాం అని స్పష్టం చేశారు.

హే కృష్ణాఆ వంశంలో ఒకే ఒక్కడురథానికి షాక్ కొట్టి చనిపోయాడుకన్నీళ్లు తెప్పిస్తున్న రామంతాపూర్ ఘటన.

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 18

కృష్ణా ఏంటీ ఘోరం..తండ్రి చూస్తుండగానే కుప్పకూలిన కొడుకు..తండ్రి కండ్లముందే కొడుకు మరణం..అప్పటివరకు తనతో కలిసి బాధ్యత నెత్తినేసుకొని కార్యక్రమం నడిపించిన కొడుకు ఒక్కసారిగా మృత్యువొడికి చేరడంతో ఆ తండ్రి వేదన అంతా ఇంతా కాదు.. ఒకే ఒక్క కొడుకు.. వంశానికి కొక్కడు..ఆ కుటుంబ పరిస్థితిని తలుచుకుంటే కంటనీళ్లు రాకుండా ఉండవు. 24యేళ్ల కృష్ణయాదవ్ వాళ్ల ఫ్యామిలీ ఒకేఒక్క మగపిల్లాడు. 24 యేళ్లు నిండకముందే నిండు నూరేళ్లు నిండాయా కొడుకా అంటూ..కన్నవాళ్లు, బంధువుల రోదనలు అందరిని కలచివేశాయి. రామంతాపూర్ విద్యుత్ షాక్ ఘటనలో చనిపోయిన కృష్ణయాదవ్.. బాబాయి, పెద్దనాన్నలకు కూడా అమ్మాయిలే..వంశానికి ఒకేఒక్కడు కృష్ణయాదవ్.. ఆదివారం అర్ధరాత్రి జరిగిన ఘటనలో కృష్ణ యాదవ్ మృతి వారి కుటుంబ సభ్యులు జీర్ణించుకోలేకపోతున్నారు. కృష్ణాయాదవ్ తండ్రి రఘు యాదవ్ గోఖలే నగర్ యాదవ సంఘం ప్రెసిడెంట్. తండ్రీకొడుకులిద్దరూ దగ్గరుండి శ్రీకృష్ణుని శోభాయాత్రను ముందుకు నడిపించారు. ప్రమాదం జరిగిన కృష్ణాయాదవ్ తండ్రి స్పాట్ లో ఉన్నారు. తండ్రి కళ్ల ముందే కృష్ణా యాదవ్ ప్రాణాలు కోల్పోయాడు. కొడుకు ఫొటోలు పట్టుకొని రోదిస్తున్న కృష్ణ యాదవ్ తల్లీ బాధ వర్ణనాతీతం.. కొడుకా..కొడుకా అని రోదిస్తు దృశ్యాలు కంట తడి పెట్టించాయి.

కిలేడీ పాపం పండింది!

ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 18

నెల్లూరులో పోలీసులనే శాసిస్తున్న మహిళ అనే కథనంపై హోంమంత్రి అనిత స్పందన. కథనంపై సమగ్ర విచారణకు ఆదేశించిన హోంమంత్రి అనిత. హత్య కేసు నిందితుడు శ్రీకాంత్ కు పెరోల్ అంశంపైనా హోంమంత్రి ఆరా. పెరోల్ అంశంపై నివేదిక ఇవ్వాలని జైళ్లశాఖ డీజీకి హోంమంత్రి ఆదేశం. వైసీపీ హయాంలో నేతల అండతో మహిళ ఆగడాలు అంటూ కథనం. నెల్లూరు పోలీసుల అండతో ఐదేళ్లపాటు సెటిల్?మెంట్లు చేసినట్లు ఆరోపణలు. మళ్లీ పైరవీలతో హత్య కేసు నిందితుడికి పెరోల్ ఇప్పించినట్లు ఫిర్యాదులు. ఆరోపణలు, ఫిర్యాదులపై సమగ్ర విచారణకు ఆదేశించిన హోంమంత్రి అనిత.

నాగార్జున సాగర్ 26 గేట్లు ఎత్తివేత

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 18

భారీ వర్షాల నేపథ్యంలో శ్రీశైలం నుంచి నాగార్జున సాగర్‌కు వరద పోటెత్తుతోంది. డ్యామ్ పూర్తి స్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా ప్రస్తుతం 585.90 అడుగుల మేర నీరు వచ్చి చేరింది. దీంతో అధికారులు 26 గేట్లను ఐదడుగుల మేర పైకెత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టులోకి 2,52,341 క్యూసెక్కుల నీరు చేరుతుండగా, ఔట్ ఫ్లూ 2,45,894 క్యూసెక్కులుగా ఉంది.

పెద్దపల్లి కలెక్టరేట్ ప్రజావాణిలో పురుగుల మందు తాగి యువకుడు ఆత్మహత్యాయత్నం

పెద్దపల్లి జిల్లా నివాస్ న్యూస్ ఆగస్టు 18

తన తండ్రి ఉద్యోగం తనకి ఇవ్వడం లేదని మనస్థాపానికి గురై కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఎదుట పురుగుల మందు తాగేందుకు యత్నం.. అడ్డుకున్న సిబ్బంది కాల్వ శ్రీరాంపూర్ మండలం కిష్టంపేటకు చెందిన సతీష్ అనే యువకుడుగా గుర్తింపు కిష్టంపేట ఉన్నత పాఠశాలలో తాత్కాలిక స్వీపర్‌గా పని చేస్తు విధి నిర్వహణలో పాము కాటుకు గురై చనిపోయిన తండ్రి తన తండ్రి ఉద్యోగం ఇవ్వాలని పలుమార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోకపోవడంతో మనస్థాపానికి గురై ఆత్మహత్యాయత్నం

భూభారతి అమలు రైతులకు తీరని భూసమస్యలు!

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 18

మంచిర్యాల జిల్లాలో భూభారతి అమలులోకి వచ్చినప్పటికీ, తమ భూసమస్యలు మాత్రం తీరడం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు రెవెన్యూ సదస్సులు నిర్వహించి, భూసమస్యలకు సంబంధించిన అప్లికేషన్లు స్వీకరించి, నోటీసులు పంపినప్పటికీ, ఆగస్టు 15తో గడువు ముగిసినా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోలేదని పలువురు రైతులు వాపోతున్నారు. పరిష్కారం కోసం ఎదురుచూస్తున్నామని వారు తెలిపారు.

భర్త ఫోన్ ఇవ్వలేదని భార్య ఆత్మహత్య

ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 18

ఆంధ్రప్రదేశ్ భర్త ఫోన్ ఇవ్వలేదని భార్య ఆత్మహత్య చేసుకుంది. ఈ విషాద ఘటన శ్రీసత్యసాయి జిల్లా ముదిగుబ్బ మండలం యాకర్లకుంటపల్లిలో చోటు చేసుకుంది. మహారాష్ట్రకు చెందిన సుధీర్ కట్కర్, నీమా కట్కర్ (18) ముదిగుబ్బలో బొగ్గులు కాల్చే పని చేస్తుంటారు. ఆదివారం సుధీర కట్కర్‌ను ఫోన్ ఇవ్వమని నీమా కట్కర్ అడిగింది. ఫోన్‌లో ఛార్జింగ్ లేదని చెప్పడంతో వీరిద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. మనస్తాపానికి గురైన నీమా గుడిసె సమీపంలో ఉన్న చెట్టుకు ఉరేసుకుంది.

భార్యపై దాడి సి ఆర్ పి ఎఫ్ కానిస్టేబుల్‌కు రిమాండ్

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 18

కాగజ్‌నగర్ మండలం ఈస్గాం గ్రామానికి చెందిన సీమా మండల్ ఫిర్యాదు మేరకు, ఆమె భర్త, సీఆర్పీఎఫ్ కానిస్టేబుల్ ప్రజిత్ మండల్‌పై కేసు నమోదైంది. విడాకుల వివాదంలో భాగంగా, ఆగస్టు 14, 2025న ఇంటికి వచ్చిన ప్రజిత్, తన భార్యను కర్రతో కొట్టి తీవ్రంగా గాయపరిచాడు. వైద్య నివేదికలో ఆమె చేతికి విరిగినట్లు తేలడంతో, పోలీసులు ప్రజిత్‌ను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు. కోర్టు అతన్ని 15 రోజుల జ్యుడిషియల్ రిమాండ్‌కు పంపింది.

క్రెచ్ కేంద్రం లో పిల్లల సంరక్షణ.

పల్నా పథకం ద్వారా జిల్లాలో 25 డే-కేర్/క్రెచ్ కేంద్రాలు ఏర్పాటుకు చర్యలు.
రాష్ట్రంలో మొదటిసారిగా ములుగు జిల్లా లోని జగ్గన్న పేట గ్రామం లో క్రెచ్ కేంద్రం ఏర్పాటు.
రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క

ములుగు నివాస్ న్యూస్ ఆగస్టు 18

క్రెచ్ కేంద్రాలు పిల్లల సంరక్షణ సేవలను అందించేందుకు, పగటిపూట తమ పిల్లలను చూసుకోలేని తల్లిదండ్రులు ఇట్టి కేంద్రాలను ఉపయోగించుకోవాలని రాష్ట్ర మంత్రి సీతక్క అన్నారు. సోమవారంములుగు మండలం జగన్నపేట గ్రామంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలసి అంగన్వాడి మరియు డే కేర్ కేంద్రం ప్రారంభోత్సవం చేశారు. అనంతరం అంచనా 15 లక్షల నిధులతో అంగన్వాడి భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, సరైన క్రెచ్ కేంద్రాలు లేకపోవడం తో తరచుగా, మహిళలు బయటకు వెళ్లి పని చేయడానికి ఇబ్బందిగా మారిపోయిందని, తమ పిల్లలకు సరైన పిల్లల సంరక్షణ మరియు రక్షణ కల్పించడంలో పనిచేసే తల్లులు ఎదుర్కొంటున్న ఈ ఇబ్బందులను పరిష్కరించడానికి, పల్నా పథకం ద్వారా డే-కేర్/క్రష్ కేంద్రాలు ఉపయోగపడుతాయని తెలిపారు. 7 నెలల నుండి 3 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు సురక్షితమైన వాతావరణంలో నాణ్యమైన క్రెచ్ సౌకర్యాలను అందించబడుతాయని పోషకాహార%శీ%, పిల్లల ఆరోగ్యం, పెరుగుదల పర్యవేక్షణ వంటి సేవలు డే-కేర్/క్రెచ్ కేంద్రాలు అందిస్తాయని తెలిపారు. ములుగు జిల్లా లో ములుగు, తాడ్వాయి, ఏటూరునాగారం వెంకటాపురం (04) ఐ సి డి ఎస్ ప్రోజెక్టుల పరిధిలో పల్నా పథకం ద్వారా 25 డే-కేర్/క్రెచ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తామని, తల్లి తండ్రులు ఈ కేంద్రాలను ఉపయోగించు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ జాయింట్ డైరెక్టర్, మహిళా, శిశు సంక్షేమ శాఖ హైదరాబాద్ వినోద్, ఆర్డీఓ వెంకటేష్, జిల్లా సంక్షేమ అధికారి టి. రవి, తెలంగాణ స్టేట్ లీడర్ మొబైల్ క్రెచ్ మాణికప్ప, ప్రోగ్రాం ఆఫీసర్ మొబైల్ క్రెచ్, రాంప్రసాద్, సీడీపీఓ ములుగు కె.శిరీష, తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు మరియు ఐ సి డి ఎస్ సూపర్ వైజర్, అంగన్వాడీ టీచర్స్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

సినీ నటుడు కోట శ్రీనివాసరావు సతీమణి మృతి!

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 18

దివంగత నటుడు కోట శ్రీనివాసరావు ఇటీవల కన్నుమూసిన విషయం పాఠకులకు తెలిసిందే.గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధ పడిన ఆయన.. జులై 13న తుదిశ్వాస విడిచారు. అయితే ఆయన మరణించిన నెలన్నర రోజుల వ్యవధిలోనే కోట ఫ్యామిలీలో మరో విషాదం చోటు చేసుకుంది. కోట సతీమణి రుక్మిణి సోమ వారం తెల్లవారుజామున కన్నుమూశారు. హైదరాబాద్ లోని ఆమె నివాసంలో కన్నుమూశారు. ఆమె కొంతకాలంగా అనారోగ్య కారణాలతో ఇబ్బంది పడుతున్నారు. ఇవాళ పరిస్థితి విషమించడంతో తుదిశ్వాస విడిచారు. ఈరోజు సాయంత్రమే రుక్మిణి అంత్యక్రియలు కూడా పూర్తయినట్లు వార్తలు వస్తున్నాయి. కోట శ్రీనివాసరావు మరణించిన కొన్ని రోజులకే ఆయన భార్య కూడా మృతి చెందడంతో ఫ్యామిలీలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కోట శ్రీనివాసరావు, రుక్మిణి దంపతులకు ముగ్గురు పిల్లలు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు. కోట కొడుకు ఆంజనేయ ప్రసాద్ 2010లో హైదరాబాద్ లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించారు. 'సిద్ధం', 'గాయం 2' వంటి చిత్రాల్లో ప్రసాద్ నటించారు. ఒక్కగానొక్క కుమారుడు మృతి చెందడంతో కోట దంపతులు బాగా కుంగిపోయారు.

మహారాష్ట్ర వరదల్లో కారుతో సహా కొట్టుకుపోయిన తెలంగాణ ఫ్యామిలీ.

మహారాష్ట్ర/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 18

మహారాష్ట్రలోని ఉద్గిర్ దగ్గర వరదల్లో తెలంగాణకు చెందిన ఫ్యామిలీ గల్లంతవడం కలకలం రేపుతోంది. ఒకే ఫ్యామిలీకి చెందిన నలుగురు కారుతో సహా వరద నీటిలో కొట్టుకు పోయారు. వరదల్లో కొట్టుకుపోతున్నాం, పిల్లలు జాగ్రత్త అంటూ చివరి ఫోన్ కాల్ వచ్చిందని..తర్వాత స్విచ్ఛాఫ్ వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు బాధిత కుటుంబ సభ్యులు. నలుగురు ఆచూకీ కనిపెట్టాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు గల్లంతైన వారి పిల్లలు, బంధువులు అసలేం జరిగిందంటే.? జగిత్యాల జిల్లా కేంద్రంలోని టీఆర్ నగర్ కు చెందిన ఐదుగురితో పాటు మహారాష్ట్రకు చెందిన కారు డ్రైవర్ ఆగస్టు 17న అర్ధరాత్రి మహారాష్ట్రలోని వరద నీటిలో కొట్టుకుపోయింది. మహారాష్ట్ర లోని ఓ వివాహానికి వెళ్లి తిరిగి వస్తుండగా ఉద్గిర్ దగ్గర ఈ ఘటన జరిగింది. గల్లంతైన వారిలో అఫ్రీనాతో పాటు హసీనా, సమీనా, ఆఫ్రీన్, సోహెబ్ అనే యువకుడు, మహారాష్ట్ర కు చెందిన కారు డ్రైవర్ ఉన్నారు. వీరిలో సోహెబ్ , కార్ డ్రైవర్ వరద నీటి ప్రవాహం నుంచి ప్రాణాలతో బయటపడి కుటుంబ సభ్యులకు ఫోన్ చేసినట్టు సమాచారం. వరదలో కొట్టుకుపోయిన వారిలో షేక్ అఫ్రీన్ తన భర్త సలీంకు ఫోన్ చేసి వరద ప్రవాహంలో కొట్టుకుపోతున్నామని పిల్లల్ని మంచిగా చూసుకోవాలని రోధిస్తూ చెప్పిందని, తర్వాత ఫోన్ చేస్తే స్విచ్ ఆఫ్ వస్తుందని తెలిపారు .

వీళ్లంతా నిజామాబాద్ బోధన్ కు సుమారు 150 కిలో మీటర్ల దూరంలోని వివాహానికి వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ఘటన జరిగింది. స్వగ్రామంలో ఉన్న పిల్లలు రాత్రి నుంచి తల్లి కోసం తల్లడిల్లుతోన్న ఘటన కంటతడి పెట్టిస్తోంది. ఎలాగైనా వారిని తిరిగి తీసుకురావాలని కుటుంబ సభ్యులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

మహారాష్ట్ర వరదలో గల్లంతైన జగిత్యాల జిల్లా వాసులు?

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 18

జగిత్యాల జిల్లా ఆగస్టు18 మహారాష్ట్రలో భారీ వర్షాలు కురవడంతో వరదలు ముంచెత్తాయి. జగిత్యాల జిల్లా కేంద్రంలోని టిఆర్ నగర్ కు చెందిన నలుగురితో పాటు మహారాష్ట్రకు చెందిన కారు డ్రైవర్ ఆదివారం అర్ధరాత్రి మహారాష్ట్రలోని ఉద్గిర్ వద్ద వరద ప్రవాహంలో గల్లంతయ్యారు. వరదలో కొట్టుకుపోయిన వారిలో షేక్ అఫ్రీన్ తన భర్త సలీం కు ఫోన్ చేసి వరద ప్రవాహంలో కొట్టుకుపోతున్నామని, పిల్లల్ని మంచిగా చూసుకోవాలని రోధిస్తూ చెప్పిందని, తర్వాత ఫోన్ చేస్తే స్విచ్ ఆఫ్ వస్తుందని స్థానికులు తెలిపారు. వీరంతా బోధన్ కు సుమారు 150 కిలో మీటర్ల దూరంలోని ఓబాబా వద్దకు వెళ్లి తిరిగివస్తుండగా ఈ ఘటన జరిగింది. గల్లంతైన వారిలో అఫ్రీనా తో పాటు హసీనా, సమీనా, ఆఫ్రీన్, అబ్బు అనే యువకుడు, మహారాష్ట్ర కు చెందిన కారు డ్రైవర్ ఉన్నారు. వీరిలో అబ్బు వరద నీటి ప్రవాహం నుండి ప్రాణాలతో బయటపడి కుటుంబ సభ్యులకు ఫోన్ చేసినట్టు సమాచారం. సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

కూతురి అప్పగింతలో తీవ్ర విషాదం!

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నివాస్ న్యూస్ ఆగస్టు 18

భద్రాది జిల్లా ఆగస్టు కూతురు వివాహాన్ని ఘనంగా జరిపించి అత్తవారింటికి పంపే క్రమంలో ఆ తల్లి హఠా త్తుగా కుప్పకూలిపోయింది ఈ విషయం ఈ విషాద ఘటన భద్రాది కొత్తగూడెం జిల్లా లోని కామేపల్లి మండలం అబ్బాసు పురం తండాలో ఆదివారం సాయంత్రం చోటు చేసుకుంది... స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం%ొ% అబ్బాసుపురం తండాలో బానోతు మోహన్ లాల్, కల్యాణి అనే దంపతులు నివసిస్తున్నారు. ఈ దంపతులకు కూతురు సింధు ఉంది. టేకులపల్లి మండలం కొత్తతండాకు చెంది యువకుడితో తన కుమార్తె పెళ్లిని ఘనంగా జరిపించింది. ఆదివారం సాయంత్రం కూతురు అప్పగింతల కార్యక్రమం జరుగుతుండగా తల్లి ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. వెంటనే ఆమెను స్థానిక ఆస్పత్రికి తరలించారు. గుండెపోటుతో చనిపోయిందని పరీక్షించిన వైద్యులు తెలిపారు. దీంతో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగి పోయారు. అబ్బాస్ పురం తండాలో విషాదచాయలు అలుముకున్నాయి.

మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తాడిపత్రిలోకి ఎంట్రీకి మరోసారి బ్రేకులు?

ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 18

తిమ్మంపల్లి నుంచి తాడిపత్రికి వెళ్తున్న పెద్దారెడ్డిని మధ్యలోనే ఆపేసిన పోలీసులు హైకోర్ట్ ఆర్డర్ పై సుప్రీం కోర్టులో లంచ్ మోషన్ పిటీషన్ వేసిన పోలీసులు తాడిపత్రిలో శివుని విగ్రహ ప్రారంభోత్సవాన్ని పూర్తి చేసుకున్న జేసీ ఇరువర్గాలు ఎదురెదురు పడే అవకాశం ఉండటంతో పోలీసులు అలర్ట్ పోలీసుల వలయంలో తాడిపత్రి, జేసీ పెద్దారెడ్డి నివాసాలు.

వాగు దాటలేక అవస్థలు

పెద్దదోర్నాల : పెద్దదోర్నాల మండలంలోని గంటవానిపల్లి గ్రామం ఎప్పుడూ సమస్యలతోనే సతమతమవుతూ జీవనం సాగిస్తోంది. కురుస్తున్న అకాల వర్షాలు మరల గ్రామ ప్రజల దుస్థితిని వెలుగులోకి తెచ్చాయి. గ్రామం అంచున ప్రవహించే వాగు ఒక్కసారిగా ఉప్పొంగి ప్రవహించడంతో గ్రామ ప్రజల రాకపోకలు పూర్తిగా ఆగిపోయాయి. వర్షాకాలం రాగానే గంటవానిపల్లె ఒక ద్వీపంలా మారిపోతుంది. రోగులు ఆసుపత్రికి వెళ్లే పరిస్థితి లేక ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు గ్రామస్తుల కళ్లముందే జరిగాయి. విద్యార్థులు పాఠశాలలకు, రైతులు మార్కెట్లకు వెళ్లే మార్గం లేక చీకట్లో కూర్చోవాల్సి వస్తోంది.ప్రభుత్వాలు మారుతున్నా పరిష్కారం కాని సమస్య ప్రతి ఐదేళ్లకోసారి ప్రభుత్వాలు మారుతున్నాయి, నాయకులు వస్తున్నారు, ఓట్లు అడుగుతున్నారు. కానీ గ్రామంలోని సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదు. గత వందేళ్లుగా సమస్యలు వేధిస్తున్నాయని గ్రామపెద్దలు ఆవేదనతో చెబుతున్నారు. ప్రజలు ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటూ తక్షణ చికిత్స కోసం వంతెన లేక ఇతర గ్రామాలకు చేరుకోలేకపోతున్నారు. మా గ్రామంలో చనిపోవాల్సిందే గాని బయటకు వెళ్లి ఆసుపత్రి చేరుకోవడం అసాధ్యం అనే వాక్యాలు గ్రామ పరిస్థితిని బహిర్గతం చేస్తున్నాయి.

ఇదేం వాన.. ఇదేం వరద..! ఆదిలాబాద్ జిల్లాను ముంచేసింది.. ఫర్నీచర్, తిండి గింజలు అన్నీ నీళ్ల పాలు.. ఈ బాధలు వర్ణనాతీతం !

అదిలాబాద్ జిల్లా నివాస్ న్యూస్ ఆగస్టు 18

ఆదిలాబాద్ జిల్లా అల్లకల్లోలం అయిపోయింది. ఎప్పుడూ లేని వాన.. ఎన్నడూ చూడని వరద.. జిల్లాను ముంచేసింది. రోడ్లపై నదులు ప్రవహిస్తున్నాయి. ఊర్లన్నీ చెరువుల్లా మారిపోయాయి. ఇళ్లలోకి వరద నీరు చేరుకుని ఇంట్లో ఫర్నీచర్, కూరగాయలు, బియ్యం, బట్టలూ.. ఇలా అన్నీ నీళ్ల పాలయ్యాయి. ఇంటా బయట మోకాలి ఎత్తు నీళ్లు చేరుకోవడంతో ఏం చేయాలో.. ఎటు పోవాలో అర్థం కాని పరిస్థితి వాళ్లది. గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు అదిలాబాద్ జిల్లా అతలాకుతలం అయ్యింది. ఆదివారం రాత్రి నుంచి కురుస్తున్న కుండపోత వర్షానికి సోమవారం (ఆగస్టు 18) జిల్లా కేంద్రం సముద్రాన్ని తలపిస్తోంది. పట్టణంలో కాలనీలన్నీ జలమయం అయ్యాయి. పట్టణంలోని దోబి కాలనిలో ఇండ్లలోకి భారీగా చేరిన వరదనీరు చేరుకుంది. వరదనీటిలో ఫర్నిచర్, తిండిగింజలు అన్నీ మునిగిపోయాయి. దీంతో నిత్యావసర వస్తువులకు ఇబ్బందులు పడుతున్నారు ప్రజలు. ఆహార పదార్థాలు వరద నీటిలో కూరుకుపోవడంతో ఆకలికి అలమటిస్తున్నారు. అదుకోవాలని అధికారులను కోరుతున్నారు. మరోవైపు జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలకు వాగులు, వంకలూ పొంగి పొర్లుతున్నాయి. ఉట్నూర్ మండల కేంద్రంలో ఎడతెరిప లేకుండా కురుస్తున్న వర్షాని శంభు మత్తడిగూడ ప్రాజెక్టు పొంగి ప్రవహిస్తోంది. రాకపోకలన్నీ నిలిచిపోయాయి.

శాంతియుత నిరసనకు కూడా అవకాశం లేకుండా అక్రమ అరెస్టులు చేయడం దారుణం

బెజ్జూర్ మండలం నివాస్ న్యూస్ ఆగస్టు 18

సోమవారంరోజు ఉదయం తెల్లవారు జామున 4 గంటలకు అక్రమ అరెస్టు చేసి బెజ్జూర్ పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది ఈ సందర్భంగా బేజ్జూర్ భారతీయ జనతా పార్టీ నాయకులు మాట్లాడుతూ ఎక్కడికక్కడ భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు పోడు రైతులను అరెస్ట్ చేసి వందలాది కిలోమీటర్ల దూరంలో వారిని వేరువేరు పోలీస్ స్టేషన్లో తరలించడం చాలా బాధాకరం వారిని వెంటనే అక్రమంగా అరెస్ట్ చేసిన వారందరిని విడుదల చేయాలని శాంతియుత నిరసనకు ఆకాశము ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగింది లేనిపక్షంలో ఓడు రైతులతో కలిసి ఫారెస్ట్ అధికారులపై ఉద్యమాన్ని తారస్థాయికి తీసుకువెళ్తామని ప్రజల ఆగ్రానికి గురికాక తప్పదని హెచ్చరించారు కాంగ్రెస్ నాయకులు ఫారెస్ట్ అధికారులు పోడు భూములు గుంజు కోవాలని చూస్తున్నారని వారి ఆటలు ఇక సాగవని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో బెజ్జూర్ భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

నూతనంగా నిర్మిస్తున్న పోచమ్మ తల్లి గుడి నిర్మాణానికి విరాళం అందజేత

పటాన్చెరు బి ఆర్ ఎస్ టౌన్ అధ్యక్షులు నాగరాజ్ యాదవ్ 25 వేల రూపాయలు విరాళం అందజేత

జిన్నారం మండలం నివాస్ న్యూస్ ఆగస్టు 18

సోమవారంరోజు జిన్నారం మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న పోచమ్మ తల్లి గుడి నిర్మాణానికి తన వంతు సాయంగా 25వేల రూపాయల విరాళం అందజేసిన పటాన్చెరు బి ఆర్ ఎస్ టౌన్ అధ్యక్షులు నాగరాజ్ యాదవ్ ఆయన మాట్లాడుతూ తల్లి దీవెనలు అందరికీ ఉండాలని నా వంతు సహకారం గా నాకు తోచిన సహాయం అందజేశానని నూతన గుడి నిర్మాణంలో నన్ను కూడా భాగస్వామి చేసినందుకు జిన్నారం గ్రామస్తులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు జిన్నారం గ్రామస్తులు శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ రెడ్డి శ్రీనివాస్ గౌడ్ శ్రీకాంత్ గౌడ్ ఇది గాని మల్లేష్ వెంకటేష్ శ్రీకాంత్ నర్సింగ్ రావు నిఖిల్ గౌడ్ అంజిరెడ్డి బాల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం అందరికీ స్ఫూర్తిదాయకం

తెలంగాణ రాష్ట్ర మంత్రి దనసరి సీతక్క ప్రజల కోసం సమాజం కోసం ఉమ్మడి హక్కుల కోసం పోరాడిన వారిని ఎప్పుడూ గుర్తుంచుకోవాలి

ములుగు జిల్లా నివాస్ న్యూస్ ఆగస్టు 18

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని, ప్రజల కోసం సమాజం కోసం ఉమ్మడి హక్కుల కోసం పోరాడిన సర్వాయి పాపన్న గౌడ్ లాంటి వారిని ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క అన్నారు. సోమవారం ములుగు జిల్లా కేంద్రంలోని సంక్షేమ భవనంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి ఉత్సవాల సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క పాల్గొని శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలను ప్రతి సంవత్సరం అధికారికంగా జరపడం జరుగుతుందని, చాలా సంతోషకరమని అన్నారు. ప్రతి ఒక్కరూ మహనీయుల జీవిత చరిత్రను వారి త్యాగాలను గుర్తుంచుకోవాలని మర్చిపోతే మాత్రం మానవ మనుగడకు భవిష్యత్తు కష్టతరం అవుతుందని , " నాకోసం పనిచేస్తే నాలోనే ఉండిపోతావు – జనం కోసం పనిచేస్తే జనంలో ఉండిపోతావ్ "అని అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న ఉమ్మడి వరంగల్ జిల్లా జనగామ ప్రాంతంలోని ఖిలషాపూర్ అనే గ్రామంలో జన్మించారని పశువుల కాపరిగా ఉంటూ రాజుల సైన్యాలను వారి ఆగడాలను ఎదిరించి, అరికట్టి ఉమ్మడి హక్కుల కోసం పోరాడారని , అన్యాయాలను ఎదిరించిన ఆయన జీవిత చరిత్ర మనకు ఆదర్శమని పేర్కొన్నారు. సమాజంలో గౌడ్ అన్నలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సమస్యల పరిష్కరించడం కొరకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించేటట్లు చూస్తానని పేర్కొన్నారు. మహనీయుల విగ్రహాలను త్వరలో ఏర్పాటు చేయుటకు, బీసీ భవన్ ఏర్పాటు చర్యలు తీసుకుంటాం ప్రభుత్వం బి.సి. రిజర్వేషన్ 42 శాతం అమలు కు కట్టుబడి ఉందని , బీసీ బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలనీ ఈ సందర్భంగా మంత్రి కోరారు. ఈ సందర్భంగా కల్లుగీత కార్మికులకు కాటమయ్య 100 రక్షక కవచాలను మంత్రి అందచేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, ఆర్డీఓ వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, ఎక్సైజ్ సి ఐ సుధీర్ కుమార్, వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి ఇంచార్జీ సర్దార్ సింగ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు బి.సి. కులస్థులు, బి.సి. సంఘ నాయకులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ప్రభుత్వ దవాఖాన ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే మురళీ నాయక్..

సిజేరియన్ వార్డు లో బాలింతలతో క్షేమ,బాగు పై మాటమంతి..
నార్మల్ డెలివరీ ల సంఖ్య పెంచాలని వైద్యులకు ఆదేశాలు..
సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్యులకు సూచన..
ప్రజలను ఇబ్బందులు గురి చేస్తే ఉద్యోగాలు పోతాయని హెచ్చరిక..
ఇది ప్రజా ప్రభుత్వం.. ప్రజలకు ఇబ్బందులు గురి చేస్తే సహించేది లేదు..
అర్థోపెడిషియన్ డాక్టర్లు నిర్లక్షం చేస్తే సహించేది లేదు.

మహబూబాద్ జిల్లా నివాస్ న్యూస్ ఆగస్టు 18

నేడు జిల్లా లోని ప్రభుత్వ ఆసుపత్రిని ఎమ్మెల్యే మురళి నాయక్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.వివిధ గ్రామాల నుండి,తండాల నుండి వైద్య నిమిత్తం వచ్చిన రోగుల తో ఆయన మాట్లాడారు.దవాఖాన లో ఏదైనా సమస్య ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తెలిపాడు. సిజేరియన్ లను తగ్గించి, నార్మల్ డేలవరిలను పెంచాలని వైద్యులకు సూచించారు. మహబూబాబాద్ మండలం కొమ్ము గూడెం గ్రామానికి చెందిన నవ్య అనే మహిళ పండంటి మగ బిడ్డ కు జన్మను ఇవ్వగా ఆమె తో మాట్లాడి ఆరోగ్యం పై అరా తీశాడు.పేదల కోసం పని చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని ,కాబ్బట్టి రేవంత్ అని పేరు పెట్టాలని కోరారు. సీజనల్ రోగాల పట్ల వైద్యులు అప్రమత్తంగా ఉండాలని,ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ప్రజలను ఇబ్బందులు గురి చేస్తే ఉద్యోగాలు పోతాయని వైద్యులను హెచ్చరించారు. ప్రభుత్వ ఏరియా దవాఖానలో అర్థోపెడిషియన్ గా విధులు నిర్వర్తించాల్సిన లాకవత్ వెంకట్ కు మెడికల్ కాలేజ్ కు ఇంచార్జ్ ప్రిన్సిపాల్ గా ఇవ్వడం పట్ల పేషంట్ లు రావడం లేదని,ప్రయివేట్ ఆసుపత్రికి వెళ్లలేక ఇబ్బందులు పడుతున్నారని ధ్వజమెత్తారు. 101 పేద ప్రజలకు ఇబ్బందులు గురి చేస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదన్నారు. ఆరోగ్య శ్రీ 10 లక్షల పెంచి, రేవంత్ ప్రభుత్వం పేదల పక్షపాతి అని నిరూపించిందని అన్నారు.ఫీవర్ పేషంట్ పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పువని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల నాయకులు, పట్టణ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

పోలీస్ ,ప్రెస్ అనుసంధానం తప్పనిసరి

గిరిజన ప్రాంత విషయాల పట్ల గిరిజన జర్నలిస్ట్ లకే ఎక్కువ అవగాహన

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 18

పోలీస్,ప్రెస్ అనుసంధానం తప్పనిసరి అని జిల్లా ఎస్పి సుధీర్ రాంనాథ్ కేకన్ అన్నారు. గిరిజన జిల్లా లో గిరిజన జర్నలిస్ట్ ల పాత్ర ఉండాలని సూచించారు. ప్రజాస్వామ్య పద్ధతుల్లో జర్నలిజం కృషి చేయాలని అన్నారు. టీ డబ్ల్యూ జె ఏనూతన జిల్లా కార్యవర్గాన్ని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షుడు బానోత్ లక్ష్మణ్ నాయక్,రాష్ట్ర నాయకులు తాటి సుదర్శన్,జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకటేష్ వాసం,వర్కింగ్ ప్రెసిడెంట్ గుగులోత్ మహేందర్ నాయక్,జిల్లా ఉపాధ్యక్షులు గుగులోత్ శ్రీనివాస్ నాయక్,సోషల్ మీడియా కో ఆర్డినేటర్ తేజవత్ శ్రీనివాస్ నాయక్,మహబూబాబాద్ డివిజన్ అధ్యక్షులు భూక్య మోహన్,శాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు